సోమవారం 4, ఆగష్టు 2025
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**విశాఖ భూ ఆక్రమణలపై సమగ్ర విచారణ జరపండి**

2

# జగన్‌తో జాగ్రత్త!

- దుర్మార్గ రాజకీయాలకు తెగబడుతున్న వైనం
- రాజకీయాలను కలుషితం చేస్తున్న వైసీపీ
- ఘోర ఓటమే.. జగన్ ఫ్రస్టేషన్‌కు కారణం
- పాపాల భయమే జగన్‌ను వెంటాడుతోంది..
- స్థాయిమరచి ప్రవర్తించడం సహేతుకం కాదు
- విధ్వంస రాజకీయాలను ప్రజలు ఇక ఒప్పరు
- వ్యక్తిగత దూషణలతో స్థాయిని దిగజాంర్చుకుంటున్నారు
- సీఎం సమర్థతను సహించలేకపోతున్న జగన్
- సంక్షేమం అమలులో కూటమికి పోటీ లేదు..
- జగన్ యాక్సిడెంటల్ సీఎంగానే ఉండిపోతారు..
- సమాచార మంత్రి కొలుసు పార్థసారథి ఉద్ఘాటన
- నీచ రాజకీయాలపట్ల ప్రజలు అప్రమత్తం కావాలని పిలుపు

2



"వైకాపా చిల్లర రాజకీయాలు చూస్తుంటే బాధనిపిస్తోంది. రాజకీయాలు హుందాగా ఉండాలి, విధ్వంసకరరీతిలో కాదు. ఎన్నికలలో ఘోర ఓటమిని జగన్ ఇంకా జీర్ణించుకున్నట్టు లేదు. జగన్‌లోని అసహనం.. స్థాయిని దిగజార్చి మాట్లాడేలా చేస్తోంది. వ్యక్తిగత దూషణలకు దిగజారుతున్నది అందుకే. కూటమి పాలనలో కక్షసాధింపు రాజకీయాలు ఉండవు. జగన్ పాపాలు వెంటాడుతుంటే.. భయంతో విచిత్ర ప్రవర్తనకు పాల్పడుతున్నారు. సీఎం చంద్రబాబుపై నోరు పారేసుకుంటూ జగన్ రాక్షసానందం పొందుతున్నారు"

"తప్పు చేసిన వైకాపా నేతలపై చట్టపరంగా చర్యలు తప్పవు. అందులో –ప్రభుత్వ కక్ష సాధింపు ఏమీ ఉండదు. రాష్ట్రాన్ని వైకాపా ప్రభుత్వం అప్పుల ఊబిలోకి నెట్టింది. అయినప్పటికీ కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోంది. అసలు వైసీపీ ఓ రాజకీయ పార్టీలా వ్యవహరిస్తోందో? లేదో? జగన్ ఆలోచించుకోవాలి. ఇష్టారీతిన మాట్లాడుతున్న ఆ పార్టీ నేతలు రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలి"

"సంక్షేమం గురించి మాట్లాడడం వేరు. చేసి చూపించడం వేరు. నేడు కూటమి ప్రభుత్వంలో అందుతున్న సంక్షేమం చరిత్రను తిరగరాస్తోంది. గతంలో ఏ ప్రభుత్వాలు ఇవ్వనిస్థాయి సంక్షేమాన్ని నేడు ప్రజలు అందుకుంటున్నారు. జగన్‌లో ఫ్రస్టేషన్‌కు ఇదే కారణం కావొచ్చు. ప్రజల్లో అన్ని వర్గాల్లో పాజిటివ్ వస్తే తన పరిస్థితి ఏంటన్న భయంతోనే జగన్ వ్యవహరిస్తున్నట్టు కనిపిస్తోంది. జగన్‌ది డైవర్షన్ పాలిటిక్స్.. గగ్గోలు పాలిటిక్స్. 64 లక్షలమందికి ప్రతినెలా రూ.2720 కోట్లు పింఛన్లు ఇచ్చే ప్రభుత్వం దేశంలో మరేదైనా ఉందా? ప్రస్తుత నెలతో కలిపి సుమారు రూ.40 వేల కోట్లు కేవలం పింఛన్లపై ఖర్చు చేశాం. ఇది కాదా సంక్షేమం? తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ ఆర్థికసాయం అందిస్తున్నాం. దీనికి దాదాపు రూ.10 వేల కోట్లు ఖర్చు చేశాం. దీన్నేమంటారు? 204 అన్న క్యాంటీన్లు నిర్వహిస్తున్నాం. ఇప్పటికి 4 కోట్లమందికి పైగా భోజనాలు అందించాం. జగన్ భాషలో పేదల కడుపునింపడం సంక్షేమం కాదా? 47 లక్షలమంది అన్నదాతల ఖాతాల్లో దాదాపు రూ.3200 కోట్లు జమ చేశాం. ఇది రైతు సంక్షేమం కాదా? ఆగస్టు 15నుంచి ఉచిత బస్సు పథకం అమలు చేస్తున్నాం. జగన్ కళ్లు మూసుకుని.. సంక్షేమం జరగడం లేదని పదేపదే గోల పెట్టి... అదే నిజమని నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడు. జగన్‌కు సొంత ఉనికి, స్వప్రయోజనాలు తప్ప మరేమీ పట్టకపోవడం దురదృష్టకరం. వైసీపీలాంటి దుర్మార్గ రాజకీయ పార్టీలు చరిత్రలో మనుగడ సాగించలేదు. జగన్ యాక్సిడెంటల్ చీఫ్ మినిస్టర్‌గా చరిత్రలో నిలిచిపోతారు"



రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా భేటీ అయ్యారు. ఆదివారం సాయంత్రం రాష్ట్రపతి భవన్‌కు వెళ్లిన ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ విషయాన్ని రాష్ట్రపతి కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. మధ్యాహ్న సమయంలో ప్రధాని మోదీ కూడా రాష్ట్రపతితో భేటీ అయ్యారు. వరుస భేటీల వెనక కారణాలు తెలియనప్పటికీ.. గంటల వ్యవధిలోనే ఇరువురు కీలక నేతలు రాష్ట్రపతితో సమావేశం కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రస్తుతం పార్లమెంటు వర్షాకాల సమావేశాలు కొనసాగుతున్నాయి. జులై 21న మొదలైన సమావేశాలు ఆగస్టు 12 వరకు జరగనున్నాయి. ఇటీవలే ఆపరేషన్ సిందూర్‌పై ఉభయ సభల్లో చర్చ జరిగిన సంగతి తెలిసిందే.

## చట్టం ఎవ్వరినీ ఉపేక్షించదు: అనిత



శ్రీకాకుళం (చైతన్య రథం): తప్పులు చేసినవాళ్లు ఎంతటి వాళ్లయినా చట్టం ఉపేక్షించదని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో జరిగిన మద్యం కుంభకోణంపై విచారణ వేగంగా జరుగుతోందని స్పష్టం చేశారు. శ్రీకాకుళం జిల్లా అరసవల్లి సూర్యనారాయణ స్వామిని ఆమె ఆదివారం దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 'వైసీపీ హయాంలో పెద్దఎత్తున సాగిన మద్యం కుంభకోణం కేసులో చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది. విచారణలో దొరికిన వాళ్లను రిమాండ్ చేస్తున్నారు. దోషులకు శిక్షలు పడక తప్పవు' అని వ్యాఖ్యానించారు.



## వెలిగల్లు కుడి కాల్వకు నీళ్లు

**- ఖరీఫ్ రైతు కోసం 0.5 టిఎంసి జలాలు**

**- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

2

ఏపీ మద్యం పాలసీ ఎఫెక్ట్..

## పక్కరాష్ట్రాల్లో అమ్మకాలు తగ్గాయి

- పేదలకు విషం పీడ విరగడైంది
- ఏపీలో తక్కువ ధరకే నాణ్యమైన మద్యం
- పిచ్చి బ్రాండ్లతో వైసీపీ దారుణంగా దోచుకుంది
- విషపూరిత మద్యంతో వేలాది ప్రాణాలు తీసింది
- నాటి నేటి మద్యం పరిస్థితిపై మంత్రి కొలుసు

3

## వైసీపీ చౌకబారు రాజకీయాలు మానుకోవాలి

**- ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ**

7

## క్వారీలో ఘోర ప్రమాదం

- బండరాళ్లు జారిపడి ఆర్గురి దుర్మరణం
- ఆందోళనకర స్థితిలో నలుగురు కార్మికులు
- దిగ్భ్రాంతికి గురైన సీఎం చంద్రబాబు
- క్షతగాత్రుల మెరుగైన వైద్యానికి ఆదేశాలు
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి
- సమగ్ర దర్యాప్తు జరపాలని కలెక్టర్‌కు ఆదేశాలు
- బాపట్ల జిల్లాలో విషాదంపై మంత్రుల విచారం

3



# జగన్‌తో జాగ్రత్త!



- దుర్మార్గ రాజకీయాలకు తెగబడుతున్న వైనం
- రాజకీయాలను కలుషితం చేస్తున్న వైసీపీ
- ఘోర ఓటమే.. జగన్ ఫ్రస్టేషన్‌కు కారణం
- పాపాల భయమే జగన్‌ను వెంటాడుతోంది..
- స్థాయిమరచి ప్రవర్తించడం సహేతుకం కాదు
- విధ్వంస రాజకీయాలను ప్రజలు ఇక ఒప్పరు
- వ్యక్తిగత దూషణలతో స్థాయిని దిగజార్చుకుంటున్నారు
- సీఎం సమర్థతను సహించలేకపోతున్న జగన్
- సంక్షేమం అమలులో కూటమికి పోటీ లేదు..
- జగన్ యాక్సిడెంటల్ సీఎంగానే ఉండిపోతారు..
- సమాచార మంత్రి కొలుసు పార్థసారథి ఉద్ఘాటన
- నీచ రాజకీయాలపట్ల ప్రజలు అప్రమత్తం కావాలని పిలుపు

మంగళగిరి (చైతన్య రథం): కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని ఓర్వలేక.. జగన్‌లో ఫ్రస్టేషన్ పెరిగిపోయి ఉచ్చనీచాలు విస్మరించి ప్రవర్తిస్తున్నాడని సమాచార, గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన స్థాయిని విస్మరించి జగన్‌రెడ్డి వ్యక్తిగత విమర్శలకు దిగజారడాన్ని మంత్రి తప్పుబట్టారు. ఆదివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పాల్పడుతున్న దిగజారుడు రాజకీయాలు, ఆ పార్టీ నేతలు మాట్లాడుతున్న తీరు, విధ్వంసాన్ని ప్రోత్సహిస్తున్న తీరు చూస్తుంటే.. రాజకీయాల్లో ఉన్న వ్యక్తిగా బాధ కులుగుతుందని అన్నారు. 'నేనూ సుమారు మూడు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నాను. నా తండ్రి సైతం ఎమ్మెల్యేగా, ఎంపీగా పని చేశారు. రాజకీయాలను చాలా దగ్గరగా చూస్తూ ఎదిగిన వ్యక్తిని. కానీ, జగన్‌రెడ్డి అనుసరిస్తున్న విధ్వంసకర రాజకీయం, వైసీపీ దౌర్భాగ్య విధానాలు, ఆ పార్టీ నేతల అనుచిత వైఖరులు.. ఇలాంటి రాజకీయ వాతావరణం రాష్ట్రంలో ఏనాడూ చూడలేదని మంత్రి కొలుసు ఆందోళన వ్యక్తం చేశారు.

రాష్ట్ర రాజకీయాలలో -విపక్ష పార్టీలు ప్రభుత్వాలను ఘాటుగా విమర్శించినా.. వ్యక్తిగత దూషణలకు పాల్పడిన సందర్భాలు లేవు. కించపరిచే విధంగా, అప్రజాస్వామికంగా మాట్లాడిన తీరూ ఎక్కడా చూడలేదు. అధికారపక్షాన్ని కించపర్చడం కోసం అరాచక శక్తులని ప్రోత్సహించిన రాజకీయాలూ ఎప్పుడూ లేవు. హుందాగా, ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రజాసమస్యలే ప్రాధాన్యంగా పోరాటాలు చేసేవారు. ఇప్పుడు వైఎస్సార్ కాంగ్రెస్, ఆ పార్టీ నేత జగన్‌రెడ్డి తీరు చూస్తుంటే.. ఆందోళన కలుగుతోందని అన్నారు. గెలుపోటములు సర్వసాధారణమంటనే.. గెలిచినా ఓడినా నైతికతను విస్మరించడం రాజకీయ లక్షణం కాదన్నారు. బహుశా వైనాట్ 175నుంచి 11స్థానాలకి పడిపోయిన వైనంతో.. ఫ్రస్టేషన్‌లో అనైతిక రాజకీయాలకు తెగబడుతున్నట్టు కనిపిస్తోందని మంత్రి కొలుసు ఎద్దేవా చేశారు. 'సీఎం హోదాను వెలగబెట్టిన వ్యక్తి.. క్రిందిస్థాయి నాయకులకు ఆదర్శంగా ఉండాలి. స్థాయిని విస్మరించి అనైతిక రాజకీయాలకు దిగజారడం సహించరానిది. జగన్ పరామర్శ పర్యటనలు.. ఆయన ఉపన్యాసాలు.. పత్రికా ప్రకటనలు చూస్తుంటే -జగన్‌లో ఫ్రస్టేషన్ కనిపిస్తోంది తప్ప రాష్ట్ర ప్రగతిపట్ల బాధ్యత లేశమాత్రం కనిపించడం లేదని దుయ్యబట్టారు. మాటలపై నియంత్రణ కోల్పోయి వ్యక్తిగత దూషణలకు దిగడాన్ని గమనిస్తే.. జగన్‌రెడ్డిలో అభద్రతాభావం, భయం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయని కొలుసు పేర్కొన్నారు. 'నేను ముగ్గురు ముఖ్యమంత్రుల (వైఎస్ రాజశేఖర్ రెడ్డి, కె రోశయ్య, కిరణ్‌కుమార్ రెడ్డి) దగ్గర పని చేశాను. ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నాను. జూనియర్లుగావున్న నాలాంటి మంత్రులు ఎవరైనా పొరబాటున అప్రజాస్వామికంగా మాట్లాడినా.. మర్యాదపూర్వక భాషను విస్మరించినా.. మందలింపే ఉండేది. ప్రజాస్వామ్యబద్ధంగా మాట్లాడాలి. ఎమ్మెల్యేలు, మంత్రులు ఇతరులకు ఆదర్శవంతంగా ఉడాలని సూచించేవారు. అంతేగాని వ్యక్తిగత దూషణలు, దాడులు చేయమని ఏనాడూ ప్రోత్సహించలేదు. నేడు మా నాయకుడు చంద్రబాబు కక్షా రాజకీయాల జోలికి పోవద్దని, ప్రజలతో సత్సంబంధాలు కలిగి.. నియోజకవర్గ, రాష్ట్ర సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టమనే చెప్తారు, చెప్తున్నారు. రాష్ట్రాన్ని ఏవిధంగా అభివృద్ధిలోకి తీసుకువెళ్ళాలి, ప్రజలకి ఇంకా ఎలా ఉపయోగపడాలనే దానిపైనే దృష్టి పెట్టమని చెప్తున్నారు. ఇలాంటి మంచి రాజకీయ వాతావరణాన్ని జగన్ రెడ్డి కలుషితం చేస్తున్నారు' అని కొలుసు ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యార్థి జీవితంపై పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తూ.. మర్యాదలేని అనుచిత వ్యాఖ్యలకు జగన్‌రెడ్డి దిగజారారంటే.. ఆయన మానసిక స్థితి ఎలా ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలని మంత్రి కొలుసు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కక్షపూరిత రాజకీయాలకే పూనుకుంటే.. రెండు దశాబ్దాలపాటు అధికార పీఠంపైవున్న చంద్రబాబు ముందు జగన్ ప్రస్తావించిన ప్రత్యర్థులు ఇప్పుడిలా ఉండేవారా? అని మంత్రి కొలుసు నిలదీశారు. సుదీర్ఘ కాలం ముఖ్యమంత్రిగా అధికారపీఠంపైవున్న చంద్రబాబు ఏనాడూ కక్షపూరిత రాజకీయాలవైపు వెళ్లలేదని మంత్రి ప్రస్తావించారు. 2019 -2024 మధ్య జగన్ సాగించిన అరాచక పాలన, విధ్వంసం, అవినీతి, దోపిడి, అప్రజాస్వామిక పద్ధతులు అన్నీ వెంటాడి.. ఆయనను తీవ్ర భయానికి లోనుచేస్తున్నాయని మంత్రి కొలుసు పేర్కొన్నారు. వైసీపీ నేతలు అరెస్టుల బారిన పడుతున్నారంటే.. చేసిన పాపాల కారణమే తప్ప కక్షకాదనే విషయాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. అరాచకాలు, దోపిడీలు, కుంభకోణాల పాపం దగ్గర పడేసరికి.. వాటినుంచి ప్రజలను పక్కదారి పట్టించడానికి వైసీపీ నీచ రాజకీయ వ్యూహాన్ని అనుసరిస్తోందని మంత్రి కొలుసు ఆగ్రహం వ్యక్తం చేశారు.

"గంజాయికి బానిసై సమాజంలో అరాచకాలు సృష్టిస్తూ ఆడపిల్లల్ని హింసిస్తున్న వారిమీద పోలీసులు చర్యలు తీసుకుంటే జగన్ వెళ్లి పరామర్శిస్తున్నాడు. ఎమ్మెల్యేగావున్న సోదరిపట్ల వ్యక్తిత్వ హననానికి పాల్పడిన వ్యక్తిని మందలించాల్సిపోయి.. పరామర్శల పేరిట ఇంటికెళ్లి ప్రోత్సహిస్తున్నాడు. మహిళలపట్ల జగన్‌కు ఉన్న గౌరవం ఏపాటిదో ప్రజలకు అర్థమైంది. ప్రజాస్వామ్యానికి ఆమోదయోగ్యమైన భాష మాట్లాడితే తప్పులేదు. కానీ అనైతికంగా, దిగజారుడు భాష మాట్లాడితే చట్టపరంగా చర్యలు తీసుకోక తప్పదు. పనికిమాలిన భాషను ప్రయోగిస్తున్న వైసీపీలు సమాజానికి క్షమాపణ చెప్పాలి. పరామర్శలు ఎలా ఉంటాయో ప్రజలకు తెలీంది కాదు. కానీ పరామర్శల పేరిట జగన్ ప్రవర్తిస్తున్న తీరు బల ప్రదర్శనకు, భయాన్ని కప్పిపుచ్చుకోవటానికే అని అర్థమవుతుంది. అలాంటి చర్యలను చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఉపేక్షించదు" అని మంత్రి కొలుసు తీవ్ర స్వరంతో హెచ్చరించారు.

**ఇది కాదా సంక్షేమం?**

సంక్షేమం గురించి గంటలు మాట్లాడడం వేరు. సంక్షేమం చేసి చూపించడం వేరు. నేడు కూటమి ప్రభుత్వంలో అందుతున్న సంక్షేమం కొత్త చరిత్రను రాస్తోంది. గతంలో ఏ ప్రభుత్వాలు ఇవ్వనిస్థాయి సంక్షేమాన్ని నేడు ప్రజలు అందుకుంటున్నారు. జగన్‌లో ఫ్రస్టేషన్‌కు ఇదే కారణం కావొచ్చు. ప్రజల్లో అన్ని వర్గాల్లో పాజిటివ్ వస్తే తన పరిస్థితి ఏంటన్న భయంతోనే జగన్ వ్యవహరిస్తున్నట్టు కనిపిస్తోంది. జగన్‌ది డైవర్షన్ పాలిటిక్స్.. గగ్గోలు పాలిటిక్స్. 64 లక్షలమందికి ప్రతినెలా రూ.2720 కోట్లు పింఛన్లు ఇచ్చే ప్రభుత్వం దేశంలో మరేదైనా ఉందా? ప్రస్తుత నెలతో కలిపి దగ్గర దగ్గర రూ.40 వేల కోట్లు కేవలం పింఛన్లపై ఖర్చు చేశాం. ఇది కాదా సంక్షేమం? తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ ఆర్థికసాయం అందిస్తున్నాం. దీనికి దాదాపు రూ.10 వేల కోట్లు ఖర్చు చేశాం. నాకు డబ్బులు పడలేదని ఎవరూ చెప్పే పరిస్థితి లేకుండా చేశాం. దీన్ని ఏమంటారు? 204 అన్న క్యాంటీన్లు నిర్వహిస్తున్నాం. ఇప్పటికి 4 కోట్లమందికి పైగా భోజనాలు అందించాం. అంటే జగన్ భాషలో పేదల కడుపునింపడం సంక్షేమం కాదా? 47 లక్షలమంది అన్నదాతల ఖాతాల్లో దాదాపు రూ.3200 కోట్లు జమ చేశాం. ఇది రైతు సంక్షేమం కాదా? ఆగస్టు 15నుంచి ఉచిత బస్సు పథకం అమలు చేస్తున్నాం. జగన్ కళ్లు మూసుకుని.. సంక్షేమం జరగడం లేదని పదేపదే గోల పెట్టి... అదే నిజమని నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడు. 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశాం. పోలీస్ రిక్రూట్‌మెంట్ చేపడుతున్నాం. పెట్టుబడుల తెచ్చి మళ్లీ పారిశ్రామిక రంగంలో ఊపుతెచ్చాం. ఇవన్నీ జగన్‌కు కనిపించడంలేదా? ఉచిత ఇసుక తెచ్చి నిర్మాణ రంగాన్ని నిలబెట్టాం. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలు పోరాటాలు చేయాలి. ప్రభుత్వాలను పశ్నించాలి. ప్రజల కోసం పనిచేయాలి. కానీ జగన్‌కు తన సొంత ఉనికి, ప్రయోజనాలు తప్ప మరేమీ పట్టకపోవడం దురదృష్టకరం. వైసీపీలాంటి దుర్మార్గ రాజకీయ పార్టీలు చరిత్రలో మనుగడ సాగించలేదు. జగన్ యాక్సిడెంటల్ చీఫ్ మినిస్టర్‌గా చరిత్రలో నిలిచిపోతారు. ఐదేళ్లు అధికారమిచ్చిన ప్రజలను నిలువునా దగా చేసిన చరిత్ర ఎన్నటికీ చెరిగిపోదు. జగన్‌లాంటి దుర్మార్గ రాజకీయులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి కొలుసు పార్థసారథి పిలుపునిచ్చారు.



## వెలిగల్లు కుడి కాల్వకు నీళ్లు

**- ఖరీఫ్ రైతు కోసం 0.5 టిఎంసి జలాలు**

**- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

గాలివీడు (చైతన్య రథం): ఖరీఫ్ సాగును దృష్టిలో పెట్టుకుని వెలిగల్లు ప్రాజెక్టు కుడి కాల్వనుంచి గాలివీడు మండలానికి ఆదివారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సాగు జలాలు వదిలారు. వ్యవసాయ రైతులు, పాడి రైతు కోసం 0.5 టీఎంసీ నీటిని మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ నీటిని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని.. కూటమి ప్రభుత్వం ఎప్పుడూ రైతుల పక్షాన ఉంటుందని అన్నారు. కార్యక్రమానికి గాలివీడు మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీగా హాజరయ్యారు.

## విశాఖ భూ ఆక్రమణలపై సమగ్ర విచారణ జరపండి

**- మంత్రి అనగానికి స్పీకర్ అయ్యన్న లేఖ**



విశాఖపట్నం (చైతన్య రథం): విశాఖలో భూ ఆక్రమణలపై సమగ్ర విచారణ జరిపించాలని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశించారు. విశాఖ కార్పొరేటర్ మూర్తి యాదవ్.. మాజీ సైనికులకు చెందిన భూము లకు అనుమతి పత్రాల జారీలో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ అయ్యన్నపాత్రుడి పేరు ప్రస్తావించారు. ఈ ఆరోపణలపై స్పందించిన అయ్యన్నపాత్రుడు విశాఖ మండలం ఎండాడ-2లోని 5.1 ఎకరాల భూమికి సంబంధించి ఎన్వోసీ జారీ ప్రక్రియపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరముందని మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు లేఖ రాశారు. ఆర్థిక రాజధాని, ఐటీ హబ్ అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలో ఎంతో విలువైన భూములు ఆక్రమణలకు గురవుతున్న నేపథ్యంలో తక్షణమే సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. విశాఖలో భూ ఆక్రమణలపై గతంలోనూ తాను గళం విప్పానని అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు.

## మాజీ మంత్రి కొడాలిపై మరో కేసు

**విచారణ రావాలంటూ నోటీసులిచ్చిన విశాఖ పోలీసులు**

అమరావతి (చైతన్య రథం): వైకాపా నేత, మాజీ మంత్రి కొడాలి నానిపై మరో కేసు నమోదైంది. కొడాలి నాని అధికారంలో ఉన్నప్పుడు మూడేళ్లపాటు చంద్రబాబు, లోకేశ్‌ను సామాజిక మాధ్యమాల్లో దుర్భాషలాడారని, ఓ మహిళగా ఆ తిట్లు భరించలేకపోయానని ఏయూ న్యాయ కళాశాల విద్యార్థిని అంజన ప్రియ 2024లో విశాఖ త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఐటీ యాక్టు యూ/ఎస్ 353(2), 352, 351(4) సెక్షన్ల కింద సిఐ రమణయ్య అప్పట్లో కేసు నమోదు చేశారు. ఆదివారం కృష్ణా జిల్లా గుడివాడలోని కొడాలి నాని ఇంటికి వెళ్లిన పోలీసులు విచారణకు రావాలని 41 సీఆర్పీసీ నోటీసులు జారీ చేశారు.



# క్వారీలో ఘోర ప్రమాదం

- బండరాళ్లు జారిపడి ఆర్గురి దుర్మరణం
- ఆందోళనకర స్థితిలో నలుగురు కార్మికులు
- దిగ్భ్రాంతికి గురైన సీఎం చంద్రబాబునాయుడు
- క్షతగాత్రుల మెరుగైన వైద్యానికి ఆదేశాలు
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి
- సమగ్ర దర్యాప్తు జరపాలని కలెక్టర్‌కు ఆదేశాలు
- బాపట్ల జిల్లాలో విషాదంపై మంత్రుల విచారం




బల్లికురవ (చైతన్య రథం): బాపట్ల జిల్లాలో ఆదివారం ఉదయం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. బల్లికురవ సమీపంలో సత్యక్రిష్ణ గ్రానైట్ క్వారీలో బండరాళ్లు పడి ఆరుగురు కార్మికులు దుర్మరణం పాలయ్యారు. నాలుగు మృత దేహాలను వెలికి తీసిన సహాయక బృందాలు, బండరాళ్ల కింద చిక్కుకున్న మరో ఇద్దరి మృత దేహాలను వెలికి తీసేందుకు సహాయకచర్యలు కొనసాగిస్తున్నాయి. ప్రమాదం జరిగిన సమయంలో క్వారీలో 16మంది కార్మికులు పనిచేస్తున్నారు. తీవ్రంగా గాయపడిన మరో 10మంది కార్మికులను మెరుగైన వైద్యం కోసం నరసరావుపేట ఆసుపత్రికి తరలించారు. వారిలో నలుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు తెలిపారు. క్వారీ యాజమాన్యం భద్రతా చర్యలు చేపట్టలేదని అధికారులు ప్రాథమికంగా నిర్ధరించారు.

ప్రమాద ఘటన వివరాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి లోకేష్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. క్వారీ పనుల్లో నిమగ్నమైన కూలీలు ఇంతమంది ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి, తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంపై అధికారులతో మాట్లాడిన ముఖ్యమంతి.. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని, ఘటనపై విచారణ జరపాలని ఆదేశించారు. బండరాళ్లు పడి పలువురు కార్మికులు దుర్మరణం పాలవడం తీవ్రంగా కలిచి వేసిందని లోకేష్ విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు తక్షణం మెరుగైన వైద్యసాయం అందించాలని అధికారులను ఆదేశిస్తూ.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రమాద ఘటనపై బాపట్ల జిల్లా కలెక్టర్, ఎస్పీ స్థానిక అధికారులతో మాట్లాడి సహాయక చర్యలు వేగవంతం చేశారు. మృతులు ఒడిశావాసులుగా ప్రాథమికంగా గుర్తించారు.

### ఘటనపై మంత్రుల విచారం

బాపట్ల జిల్లా బల్లికురవ క్వారీ ప్రమాద ఘటనలో ఆర్గురు కార్మికులు మృతిచెందిన ఘటనపై రాష్ట్ర మంత్రులు విచారం వ్యక్తం చేశారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి, రోడ్లు భవనాల మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, రవాణా యువజన, క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్, వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు ఘటనపై తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూ.. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. దుర్ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రమాదానికి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ.. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఏపీ మద్యం పాలసీ ఎఫెక్ట్..

# పక్కరాష్ట్రాల్లో అమ్మకాలు తగ్గాయి

- పేదలకు విషం పీడ విరగడైంది
- ఏపీలో తక్కువ ధరకే నాణ్యమైన మద్యం
- పిచ్చి బ్రాండ్లతో వైసీపీ దారుణంగా దోచుకుంది
- విషపూరిత మద్యంతో వేలాది ప్రాణాలు తీసింది
- నాటి నేటి మద్యం పరిస్థితిపై మంత్రి కొలుసు



మంగళగిరి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం తెచ్చిన ఉత్తమ మద్యం పాలసీతో పక్క రాష్ట్రాల్లో అమ్మకాలు తగ్గినట్టు ఆ రాష్ట్రాల్లోని అధికారులే చెబుతున్నారని సమాచార మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. ఏపీలో నాణ్యమైన మద్యం దొరుకుతుండటంతో.. గత ప్రభుత్వంలోలా పక్క రాష్ట్రాల నుండి దొంగచాటుగా రాష్ట్రంలోకి మద్యం తెచ్చే పరిస్థితులు పోయాయన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి నాటి, నేటి మద్యం పరిస్థితిపై విశ్లేషణాత్మక సమాచారాన్ని వెల్లడించారు.

"మద్యపాన నిషేధం చేస్తానన్న వైసీపీ.. అందుకు వ్యతిరేకంగా నాసిరకం మద్యాన్ని ఎక్కువ ధరకు అమ్మి వేల కోట్లు కొల్లగొట్టారు. కల్తీ మద్యంపోసి ప్రజల ధన మాన ప్రాణాలతో చెలగాటం ఆడారు. కమీషన్ల కోసం దేశంలో ఎక్కడాలేని బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చి దారుణంగా దండుకున్నారు. డబ్బుకోసం పేద ప్రజల ప్రాణాలను ఫణం పెట్టి అత్యంత హేయమైన చర్యకు పాల్పడ్డారు. వైసీపీ హయాంలో ఏదైతే బ్రాండ్‌లు తెచ్చారో.. ఆ బ్రాండ్‌ల మద్యం తాగి దాదాపు 30వేల మందికిపైగా మరణించారని గణాంకాలు చెబుతున్నాయి. ఇంత దారుణమైన పనికి దేశంలో ఏ ప్రభుత్వమూ ఒడిగట్టి ఉండదు.

వైసీపీ సరఫరా చేసిన మద్యంలో ఆల్కహాల్‌తోపాటు విషపూరిత రసాయనాలు ఉన్నట్టు బయటపడింది. గత ప్రభుత్వంలో ఎప్పుడూ వినని బ్రాండ్స్.. త్రిబుల్ ఎక్స్, త్రిబుల్ ఆర్, బూమ్ బూమ్‌లాంటి పిచ్చి బ్రాండ్లను తయారు చేసి ప్రజల ప్రాణాలు తీశారు. మద్యపాన నిషేధం చేయకపోగా.. ఉన్న ధరలను పెంచి పేదలపై ఆర్థిక భారాన్ని మోపారు. అధిక ధరలకు విషపూరిత రసాయనాలు అమ్మి.. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న ఇంటర్నేషనల్ బ్రాండ్స్‌ను తరిమేశారు.

విషపూరిత మద్యం తాగలేక గంజాయికు బానిసై 1700 మందికి పైగా యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఈ జే-బ్రాండ్ మద్యం తాగిన యువత ఇప్పటికీ కిడ్నీ, లివర్ సమస్యలతో ఆసుపత్రులపాలై ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ పరిస్థితులను అధ్యయనం చేసి.. పారదర్శకత, ప్రజల ఆరోగ్యం, సామాజిక బాధ్యత, నియంత్రణ విధానం లక్ష్యాల ఆధారంగా మంచి పాలసీని తీసుకొచ్చి నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తెచ్చింది.

ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా అంతర్జాతీయ బ్రాండ్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. గతంలో చాలా కుంభకోణాలు దేశంలో బయటపడ్డాయి. వాటన్నింటినీ తలదన్నేది ఏపీలో బయటపడిన లిక్కర్ స్కాం. విషపూరిత రసాయినాలు కలిసిన చీఫ్ లిక్కర్‌తో గత ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుంది.

ప్రజల ప్రాణాలను, ప్రజల ఆరోగ్యాలను ఫణంపెట్టి సంపాదించిన సొమ్ముతో టన్నుల టన్నుల బంగారం కొనడం, విదేశాల్లో మైన్స్ వ్యాపారం చేయడం, దుబాయిలాంటి ప్రాంతాల్లో సెల్ కంపెనీల ద్వారా మనీలాండరింగ్‌కు పాల్పడటం, రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు పాల్పడ్డారు. వైసీపీ చేసిన పాపాలు నేడు ఆధునిక సాంకేతికత ద్వారా కుంభకోణాలుగా బయటపడుతుంది. ఢిల్లీలో జరిగిన స్కామ్‌కంటే పదిరెట్లు ఎక్కువ స్కాం ఏపీలో జరిగింది. ఈ స్కాం ద్వారా లూటీ చేసిన డబ్బుతో ఎన్నికల్లో గెలవాలని చూశారంటే.. వారు ప్రజాస్వామ్యాన్ని ఏవిధంగా ఖూనీ చేశారో ప్రజలందరూ గమనించాలి. దేశమంతా డిజిటల్ ట్రాన్సాక్షన్ పెంచాలని మోదీ పిలునిస్తే.. గత ప్రభుత్వం మాత్రం నగదు రూపంలో మాత్రమే లావాదేవీలు జరిపింది. దేనికోసం? దోచుకోవడానికి కాదా? బయటపడుతున్న నగదు డంప్‌లను చూస్తుంటే.. దోపిడీ ఏవిధంగా ఉందో స్పష్టం అవుతుంది. ఎటువంటి రాజకీయ కక్షలు లేకుండా.. ఎటువంటి తప్పుజరగకుండా.. సాంకేతికతను ఉపయోగించుకొని సిట్ నిజాలను బయట పెడుతుంది. వైసీపీ నేతలు తాము చేసిన దోపిడీ నుండి ప్రజలను దారిమరల్చేందుకు యత్నిస్తున్నారు. తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదు. చట్టం తన పని తాను చేసుకుపోతుంది' అని మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు.

## ఏపీకి వస్తున్న వేల కోట్ల పెట్టుబడులు కనిపించడం లేదా?

### జగన్‌ను నిలదీసిన మంత్రి సత్యకుమార్



తిరుపతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి మాజీ సీఎం జగన్ జీర్ణించుకోలేక పోతున్నారని మంత్రి సత్యకుమార్ దుయ్యబట్టారు. వైసీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో డబ్బు బయటపడుతోందని.. వాటిని లెక్కించిన వ్యక్తి జగన్ అనుచరుడు కాదా? అని సత్యకుమార్ నిలదీశారు. తిరుపతిలోని భాజపా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమంపై ప్రజల దృష్టి మరల్చేందుకు జగన్ నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు. జైలుకు వెళ్లాల్సి వస్తుందని సానుభూతి పొందే ప్రయత్నం చేస్తున్నారు. పోలీసు వ్యవస్థను కించపరిచేలా మాట్లాడటం సరికాదు. రూ.వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తుంటే జగన్‌కు కనపడటం లేదా? మద్యం కుంభకోణంలో పాత్రధారులు మాత్రమే దొరికారు. ప్రధాన సూత్రధారి ఒక్కరే. తమ తప్పు లేదని వైకాపా నేతలు అద్భుతంగా నటిస్తున్నారు. ఈ కేసుపై చట్టపరిధిలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటున్నారు. అసెంబ్లీ సమావేశాలకు జగన్ వచ్చి ప్రజాసమస్యలపై చర్చించాలి" అని సత్యకుమార్ అన్నారు.

## పోలీస్ కస్టడీకి కాకాణి

### రికార్డుల తారుమారు కేసులో విచారణ

నెల్లూరు (చైతన్య రథం): మాజీ మంత్రి, వైకాపా నేత కాకాణి గోవర్దన రెడ్డిని పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. వెంకటాచలం తహసీల్దార్ కార్యాలయంలో రికార్డుల తారుమారు కేసులో ఆయన 14వ నిందితుడిగా ఉన్నారు. నెల్లూరు పోలీసు శిక్షణా కేంద్రంలో ఆయనను న్యాయవాది సమక్షంలో విచారిస్తున్నారు. సోమవారం కూడా కాకాణిని గుంటూరు సీఐడీ పోలీసులు విచారించనున్నారు.

# సాగునీటిని పొదుపుగా వినియోగించండి

### వెంగళరాయసాగరం రైతులకు మంత్రి సంధ్యారాణి పిలుపు

పార్వతీపురం, (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లాలో మక్కువ మండలం శంబర గ్రామంలో ఆదివారం మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెంగళరాయసాగరం జలాశయం నీటి విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు. వెంగళరాయసాగరం ప్రాజెక్ట్ సువర్ణముఖి నది పైన సాలూరు మండలం లక్ష్మీపురం గ్రామ సమీపంలో నిర్మించారు. దీని పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 1.683 టి.యం.సి కాగా, 24,700 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తోంది. ప్రస్తుతం కుడి ప్రధాన కాలువ ద్వారా 306 క్యూసెక్కులు (16,150 ఎకరాలు), ఎడమ విధాన కాలువ ద్వారా 193 క్యూసెక్కులు (8,550 ఎకరాలు) నీరు అందిస్తున్నారు.



ప్రస్తుతం జలాశయంలో నీరు పుష్కలంగా ఉందని మంత్రి వెల్లడించారు. నీటిని పొదుపుగా వినియోగిస్తే ఈ ఖరీఫ్ సీజన్ పంటలకు సమృద్ధిగా సరిపోతుందని, లేకపోతే పంటల చివరి దశలో నీటి కొరత తలెత్తవచ్చని హెచ్చరించారు. 2024-25లో ఎస్‌డిఎఫ్ (విపత్తు ఉపశమన నిధులు) కింద రూ.126.83 లక్షలతో 24 పనులు చేపట్టినట్లు వెల్లడించారు. 2025-26లో కాలువల నిర్వహణ కింద రూ.72.94 లక్షలతో 18 పనులు మంజూరయ్యాయన్నారు. ప్రధాన కాలువలు, ఉపకాలువలలో పిచ్చి మొక్కలు, పూడికలు తొలగింపు పూర్తయిందన్నారు. 38.545 కి.మీ లైనింగ్‌లో 7.00 కి.మీ పూర్తయిందని వివరించారు. వెంగళరాయ సాగర్ అభివృద్ధి పనులకు మొత్తం 263.27 లక్షలు మంజూరు చేసామని మంత్రి తెలిపారు. ఈ పనులు పూర్తయితే మొత్తం 24,700 ఎకరాలకు మక్కువ, బొబ్బిలి, సీతానగరం మండలాల చివరి భూముల వరకు నీరు పారుతుందన్నారు. రైతులు ఈ పనులకు సహకరించాలని మంత్రి సంధ్యారాణి కోరారు.



వినుకొండలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న టీడీపీ నేతలు



ఏలేరు ప్రాజెక్టు పరిశీలనకు వెళ్తున్న పిఠాపురం టీడీపీ నేతలు










## యోగా విజేతలకు పతకాల బహూకరణ

నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా నుండి 48 మంది రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం ఆనందదాయకమని, అంతేకాకుండా జిల్లా నలుమూలల నుండి సుమారు 400 మంది యోగ అభ్యర్థులు పాల్గొనడం హర్షించదగ్గ విషయమని అన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన వివకానంద యోగా సమితి అధ్యక్షుడు కింజరాపు రామారావు, యోగాకు గురువు రవి, సుప్రజ తదితరులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన యోగా గురువులు తదితరులు పాల్గొన్నారు.



కడపలో పట్టణంలో పర్యటిస్తున్న టీడీపీ ప్రముఖులు



కడప వీధుల్లో పర్యటిస్తున్న మహిళా నేతలు

# సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

### పాల్గొన్న టీడీపీ నేతలు చెరుకు రైతులు

మునగపాక, (చైతన్యరథం): అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల ఖాతాల్లో నగదు జమ కావడంతో మునగపాక మండల మునగపాక చెరుకు రైతుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మరోసారి రైతులకు గౌరవం లభించిందని, నిజమైన రైతు పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు అని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మునగపాక మండలంలోని మునగపాక చెరుకు తోటల వద్ద తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ ఆధ్వర్యంలో రైతులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ కృతజ్ఞతను తెలియజేశారు. రైతులకు నేరుగా అండగా ఉండే నేత చంద్రబాబే అని, గతంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చినట్టే, ఈ సారి కూడా ఎన్నికలకు ముందే మొదటి హామీని అమలు చేయడం వలన నేటి రైతాంగానికి భరోసా కలిగిందని కర్రి సాయికృష్ణ గారు అన్నారు. చెరుకు రైతుల జీవితాల్లో వెలుగులు నింపే చర్యగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రి గారికి రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా నగదు నేరుగా రైతుల ఖాతాల్లో పడిందని ముఖ్యంగా పెట్టుబడి ఖర్చులకు ఇదొక పెద్ద ఊరటనిచ్చే సహాయమని తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని మరింత శక్తివంతం చేసేందుకు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం చేపట్టిన చర్యలు భవిష్యత్తులో ఇంకా మంచి ఫలితాలు ఇస్తాయని సాయికృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు పెంటకోట విజయ్, యూనిట్ ఇన్చార్జి విల్లూరి నర్సింగరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు దాడి శివ, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు పెంటకోట శ్రీరామమూర్తి, సూరిసెట్టి అప్పలనాయుడు, దాడి భీమునాయుడు, బుద్దా వెంకటి, రైతులు పాల్గొన్నారు.



# సీఎం చంద్రబాబుతోనే సుస్థిరపాలన సాధ్యం

### టీడీపీలో చేరిన 250 కుటుంబాలు, కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి గుమ్మిడి

సాలూరు, (చైతన్యరథం): పాచిపెంట మండలం మోదుగ పంచాయతీ పరిధిలోని 16 గ్రామాల నుండి 200 కుటుంబాలు, కేశవ పంచాయతీ నుండి 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమం మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆధ్వర్యంలో సందడిగా జరిగింది. కేసలి పంచాయతీ వైస్ సర్పంచ్ పనస లక్ష్మణరావు, కొనిసి కృష్ణ, పట్లూరు చిన్నారావు, కొనిసి లక్ష్మణ, వెలుగు పొట్టయ్య, పంది అప్పారావు, పంది కృష్ణ తదితర ప్రముఖులు తమ అనుచరులతో కలిసి టిడిపి పార్టీలో చేరారు. టీడీపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి పథకాల్లో అగ్రగామిగా ఉందని, చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని, పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నుండి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మంత్రి కొత్తగా పార్టీలో చేరిన కుటుంబాలకు పసుపు కండువాలు కప్పి ఆహ్వానించారు. స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థికసాయం

## రెండు కుటుంబాలకు రూ. 30 వేల రూపాయల చెక్కు అందించిన మంత్రి సుభాష్, ప్రభుత్వ పరంగా కూడా సాయం చేస్తానని హామీ

అమలాపురం, (చైతన్యరథం): ఇటీవల సంభవించిన అగ్నిప్రమాదంలో ఇల్లు కోల్పోయి నిలువ నీడలేక ఇబ్బంది పడుతున్న రెండు కుటుంబాలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అండగా ఉండి ఆపన్నహస్తం అందించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం అబ్బిరెడ్డి వారి వీధి శివారులో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు ఇల్లు పూర్తిగా కాలిపోయి రెండు కుటుంబాలు గూడు లేక ఇబ్బంది పడుతున్నారు. ఆదివారం అమలాపురంలో పర్యటించిన మంత్రి సుభాష్ కు స్థానిక నాయకులు ఇరు కుటుంబాలు ఎదుర్కొంటున్న దయనీయస్థితిని వివరించారు. వెంటనే స్పందించిన మంత్రి సుభాష్ తక్షణసాయంగా ఒక్కో కుటుంబానికి రూ.15 వేలు చొప్పున మొత్తం రూ. 30 వేలు చెక్కు రూపంలో ఆర్థిక సహాయం చేశారు. దీంతో బాధితులు కుంచే శాంతమ్మ, వాసంశెట్టి పెద్దిరాజులు మంత్రి సుభాష్ చేసిన సహాయం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పరంగా కూడా ఇరు కుటుంబాలను ఆదుకుంటామని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. మంత్రి వెంట పలువురు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మంత్రి సామాజిక సేవా గుణానికి ధన్యవాదాలు తెలిపారు.





## పిఠాపురంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు జలాభిషేకం

### పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వర్మ, టీడీపీ నాయకులు

పిఠాపురం, (చైతన్యరథం): మాజీ ఎమ్మెల్యే వర్మ గారు నీటి సంఘం చైర్మన్స్, డైరెక్టర్స్‌లతో ఏలేరు ప్రాజెక్టులో గోదావరి జలాలను సందర్శించి, రామవరం వద్ద ఇరిగేషన్ అధికారులను కలిశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పురుషోతపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా ఏలేరు ప్రాజెక్టులోకి గోదావరి జలాలను మళ్ళించి రైతులకు నీటి ఎద్దడి లేకుండా చేశారని గుర్తుకు చేసారు. అదే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు రైతులతో కలిసి జలాభిషేకం చేసిశారు. గోదావరినీ మొక్కి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి సర్కారు ముందడుగు



రామచంద్రపురం, (చైతన్యరథం): ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వపాలన ముందుకు సాగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆదివారం

### సుపరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రి సుభాష్

రామచంద్రపురం రూరల్ తాటిపల్లి గ్రామంలో ఇంటింటికీ పర్యటించి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు వెళుతుందని, రాష్ట్రంలో అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కూడా రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా ఇంత పెద్ద మొత్తంలో ఇన్ని లక్షల మందికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి సారధ్యంలో కూటమి ప్రభుత్వానిదని పేర్కొన్నారు. తల్లికి వందనం, పింఛన్ల పెంపు, డీఎస్సీ నియామకాలు, ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంతో పాటు, అన్నదాత సుఖీభవ పథకాలు విజయవంతంగా అమలు చేశామన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రవేశం కల్పించి సూపర్ సిక్స్ హామీలన్నీ పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి ఊసే లేదని, అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని విమర్శించారు. భవిష్యత్తులో కూడా రెట్టింపు స్థాయిలో సంక్షేమాన్ని



అందిస్తూ ప్రజా రంజక పాలన అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ తో పాటు నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు, గ్రామ అధ్యక్ష కార్యదర్శులు, బూత్, క్లస్టర్ ఇన్చార్జిలు, డిసిలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుల పొలాల్ని పంజాబీ దాబాలనే నీచులు మీరు

### దిగజారుడు రాజకీయాల్లో రాటు దేలిన వైసీపీ నేతలు

### వైసీపీ నేతలపై విరుచుకు పడిన గొట్టిపాటి లక్ష్మి

దర్శి, (చైతన్యరథం):ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేసి రైతుల మోములో ఆనందం చూస్తుంటే ఓర్వలేక తాడేపల్లి స్క్రిప్టును చదివి హేళన చేయడం ఆయన విజ్ఞతకు వదిలేస్తున్నాలరి దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ధ్వజమెత్తారు. రైతుల పొలంలో కూర్చొని నడి ఎండను సైతం లెక్కచేయకుండా 75 ఏళ్ల వయసులో ముఖ్యమంత్రి రైతులతో కలిసి అన్నదాత సుఖీభవ పథకాన్ని రైతులకు అంకితం చేయడాన్ని హేళన చేయడం వైసీపీ ఎమ్మెల్యే దిగజారుడు రాజకీయాలకు అద్దంపడుతోందన్నారు. అన్నం పెట్టే అన్నదాతకు ఎంత పెట్టినా తక్కువేనని సీఎం చంద్రబాబు రైతులతో ఎండలో కూర్చొని ఈ పథకాన్ని ప్రారంభించారు. దీనిని సైతం హేళన చేసే మీకు రైతు కష్టం తెలుసా...? అని విరుచుకుపడ్డారు. షామియానా లేకుండా, టెంటు లేకుండా, ఏసీలు లేకుండా నడి ఎండలో మూడు గంటలపాటు రైతుల సేవలో నిమగ్నమైన వాస్తవం కళ్లకు కనిపించకపోవడం మీ గుడ్డి దర్బార్ తీరుకుఅద్దంపడుతుందన్నారు. తాడేపల్లి ప్యాలెస్ లో బటన్ నొక్కడం. పరదాలతో వచ్చి భయం భయంగా వెళ్ళే మీ నాయకడు జగన్మోహన్ రెడ్డికి జనం గురించి జనం సమస్యల గురించి తెలుసా అని నిలదీశారు. దర్శి నియోజకవర్గంలో అత్యధికంగా అన్నదాత సుఖీభవ లబ్ధిదారులు ఉన్నారని, దాదాపు 45 వేల మంది లబ్ధిదారులకు 29 కోట్ల ఆరు లక్షల రూపాయలు నగదు బదిలీ జరిగిందని వెల్లడించారు. అభినందించాల్సినప్రభుత్వాన్ని విమర్శలు చేయడం ఎంతవరకు సరైనది మీరే ఆలోచించుకోవాలని దర్శి ఎమ్మెల్యేకు చురకలు వేశారు. అసలు మన స్థాయి ఏమిటి, మన రాజకీయాలు ఏమిటి, నిబద్ధత ఏమిటి, చంద్రబాబును విమర్శించే స్థాయి మీకు ఉందా ఒక్కసారి ఆలోచించుకొని మాట్లాడితే బాగుంటుందన్నారు. రైతులకు మీరేం చేశారు పంటల భీమా కట్టకుండా రైతులను నట్టేట ముంచి రైతులకు బీమా సొమ్ము 3800 కోట్లు రాకుండా చేశారని స్వయంగా పార్లమెంట్లో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ ప్రకటన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మీరు రైతులకు ఏం చేశారని మాట్లాడుతున్నారు. గొట్టిపాటి కుటుంబం అంటే ఒకసారి ఎవరిని అడిగినా చెబుతారు. మాది ప్రజలకు సేవ చేసే కుటుంబం. మేము ఉన్న ఆస్తులు పోగొట్టుకున్నాం, ప్రజల కోసం రాజకీయాలు చేస్తూ ప్రజా సేవలో ఉంటూ ప్రజల కోసం పనిచేస్తున్నాం. రాజకీయాల కోసం కోట్లు కూడా పెట్టుకునే కుటుంబం కాదు మాది. నేను నెల రోజులు ముందు వచ్చాను, మా కుటుంబాన్ని నమ్మి, నన్ను నమ్మి లక్ష మంది ఓట్లు వేశారు. మీరు కుల మతాల మధ్య పెట్టిన చిచ్చులో స్వల్ప తేడాతో ఓటమి చెందినప్పటికీ ప్రజల కోసం ప్రజల హృదయాలలో గెలిచిన నేను ఇక్కడే ఉంటూ, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ కష్టపడుతున్నాను. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 3000 రూపాయలు నాలుగు వేలు చేస్తూ, దివ్యాంగులకు 6000 రూపాయలు చేస్తూ, డయాలసిస్ లెఫ్టెస్టింగ్ 15000 రూపాయల పెన్షన్లు ఇస్తుంది. తల్లికి వందనం ఇంట్లో ప్రతి బిడ్డకు ఇస్తున్నారు, 15 కోట్లతో గ్రామీణ రోడ్లు పూర్తి చేస్తున్నాం, నాలుగు కోట్లతో ప్రధాన రహదారుల మరమ్మతులు చేస్తున్నాం, ఐదు కోట్లతో మున్సిపాలిటీ రోడ్లు వేస్తున్నాం, టీటీడీ కళ్యాణ మండపాన్ని పూర్తి చేస్తున్నాం, మొగిలిగుండం రిజర్వాయర్ త్వరలో పూర్తి చేస్తున్నాం, తాళ్లూరు సబ్ స్టేషన్ ను పూర్తి చేస్తున్నాం. ఇలా అభివృద్ధి ప్రభుత్వంలో మన దర్శి అభివృద్ధి ప్రాంతంగా ముందుకు వెళుతున్నాం. అన్నా క్యాంటీన్‌ను పూర్తి చేస్తున్నాం, బస్ షెల్టర్లు వేసుకున్నాం, త్వరలో ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ పూర్తి చేయబోతున్నాం, డిగ్రీ కళాశాలకు శాశ్వత భవనాలు నిర్మించబోతున్నాం, నగరపాలక దర్శిని గ్రేడ్ టు మున్సిపాలిటీగా అప్డేట్ చేసుకున్నాం.అసలు మీరు అభివృద్ధి గురించే మాట్లాడే అర్హత ఉందా అని నిలదీశారు. 20 ఏళ్లు ఇక్కడే ఉన్నామంటున్నారు ఏం చేశారని ప్రశ్నిస్తున్నాను. అసలు ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ ఎందుకు ఆగిపోయిందో సమాధానం చెప్పాలన్నారు. అసలు డిగ్రీ కాలేజీ ఎక్కడ నడుస్తుందో మీకు తెలుసా అని ప్రశ్నించారు. టీడీపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న తాము వైసీపీ ధోరణిలో దిగజారి మాట్లాడలేమన్నారు. మీరు జెడ్పీ నిధులు దోచిపెట్టిన విషయం మాకు తెలియదా ప్రశ్నించారు. నిన్న ఒక భవనం కూలగొట్టారని నాపై విమర్శలు చేశారు, మీకు నేను ఛాలెంజ్ చేస్తున్న అది నిజమని నిరూపించండి. ప్రభుత్వ స్థలంలో కమర్షియల్ కాంప్లెక్స్ కడితే అక్కడ గ్రామపంచాయతీ ఆక్రమణలు తొలగిస్తే అందుకు నేను ఎలా బాధ్యత అవుతాను, మీరు నిరూపిస్తే నేను రాజకీయాలను తప్పుకుంటా. మీరు నిరూపించలేక పోతే మీరు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డాక్టర్ లక్ష్మి సవాల్ విసిరారు. దర్శిలో కూడా ఆ డబ్బులు పంచి ఎన్నికల్లో గెలిచారు. అది బయట పడే సమయం ఆసన్నమయిందన్నారు. దొనకొండ, దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు మండలాల టిడిపి అధ్యక్షులు మోడీ ఆంజనేయులు, మరెళ్ల వెంకటేశ్వర్లు, కూరపాటి శ్రీను, మేడగం వెంకటేశ్వర రెడ్డి, దర్శి, దొనకొండ టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నా, తోహిద్, రాష్ట్ర మహిళా నాయకురాలు శోభారాణి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కాట్రాజు నాగరాజు, బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, సోమేపల్లి శ్రీను, సానే సుబ్బయ్య పాల్గొన్నారు.



# చంద్రబాబు గట్టిగా దృష్టిపెడితే వైసీపీ అడ్రస్ గల్లంతే

**మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, - ఇంతకుముందున్న చంద్రబాబు కాదని వైసీపీ నేతలు గ్రహించాలని హితవు, ప్రజల్ని ఇబ్బంది పెడతాం...రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటామంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరిక**

చిలకలూరిపేట, (చైతన్యరథం): గత పాలకులు చేతగాని నిర్ణయాలతో గ్రామాలను అభివృద్ధికి దూరంచేశారని, అలాంటి వారిని ఊళ్లలోకి రాకుండా ప్రజలు తరిమికొట్టాలని, సిగ్గులేకుండా ఇంకా ప్రజల ముందుకు వచ్చి తామేదో చేసినట్టు బూటకపు మాటలు మాట్లాడుతున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తంచేశారు. చిలకలూరిపేట మండలం గణపవరం, కొమరవల్లిపాడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంస్థ సొసైటీల నూతన ఛైర్మన్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రత్తిపాటి మాట్లాడారు. గణపవరం సొసైటీ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన పెంట్యాల శేషయ్యను, కొమరవల్లిపాడు సొసైటీ ఛైర్మన్ కోడె హనుమంతురావులను ప్రత్యేకంగా అభినందించి ప్రత్తిపాటి సన్మానించారు. అనంతరం బహిరంగ సభలో గ్రామస్తులు.. సొసైటీ కార్యవర్గ సభ్యులు, రైతుల్ని ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడారు.

### వైసీపీనేతలు బ్యాంకుల్ని లూటీ చేసిశారు ప్రజలసొమ్ము కాజేశారు

గత ఐదేళ్లు వైసీపీ నేతలు ప్రజలకు ఉపయోగపడే బ్యాంకుల్ని కూడా మోసగించి, ప్రజల సొమ్ము కాజేశారని ప్రత్తిపాటి చెప్పారు. జగన్ చేసిన తప్పులు, మోసాలు.. ఆయన పార్టీ నేతల దుర్మార్గాల వల్ల జరిగిన నష్టం ప్రజలు తెలుసుకోవాలన్నారు.

ప్రైవేట్ బ్యాంకులు బయట సంస్థలని... కోఆపరేటివ్ బ్యాంకులు సొంతింటి లాంటివని .. అలాంటి సహకార సొసైటీల సేవల్ని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. కొమరవల్లిపాడు సొసైటీలో 29వేలకు పైగా సభ్యులున్నారని, 7కోట్లకు పైగా పంటరుణాలు మంజూరుచేశారని, రి.12కోట్లవరకు దీర్ఘకాలిక రుణాలు ఇచ్చారని ప్రత్తిపాటి చెప్పారు. నూతన బ్యాంక్ భవనం నిర్మించేవరకు, ప్రస్తుతం ఉన్న అద్దెభవనాన్నే సొసైటీ కార్యవర్గం వినియోగించుకోవాలని ప్రత్తిపాటి సూచించారు.

### ముఖ్యమంత్రి గతంలో ఉన్న చంద్రబాబుకాదు

జగన్ అరాచకాలను, కుట్ర రాజకీయాలను సహించే స్థితిలో కూటమిప్రభుత్వం లేదన్న ప్రత్తిపాటి. చంద్రబాబు వైసీపీదుర్మార్గాలను ఉపేక్షించరని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. వైసీపీ నేతలు, ఆ పార్టీ సానుభూతిపరులు ఇప్పటికీ ప్రభుత్వంపై విమర్శలు చేయడం వారి మందబుద్ధికి నిదర్శనమన్నారు. చంద్రబాబు గతంలో ఉన్న నాయకుడు కాదని, వైసీపీ వారిని ఎక్కడపెట్టాలో ఆయనకు బాగా తెలుసునని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. 2024లో నూతన చంద్రబాబునాయుడు పరిపాలన చేస్తున్నారని, ఆయన తలుచుకుంటే వైసీపీ అడ్రస్సే గల్లంతు అవుతుందన్నారు. సూపర్ 6 పథకాలు అమలైతేనే వైసీపీ కనుమరుగు అవుంతుందన్నారు.

### బిడ్డల భవిష్యత్ కోసం వైసీపీ సానుభూతిపరులు చంద్రబాబు నాయకత్వాన్నే బలపరచాలి

వైసీపీ నేతలు తమ స్వార్థం కోసం.. అధికారం కోసం కొన్ని గ్రామాల్ని గతంలో నిబంధనలకు విరుద్ధంగా మున్సిపాలిటీలో విలీనం చేశారని, దాంతో ఆయా గ్రామాలు తీవ్రంగా నష్టపోయాయని ప్రత్తిపాటి చెప్పారు. అటు మున్సిపల్ నిధులు లేక, ఇటు పంచాయతీ నిధులు రాక సమస్యలు పరిష్కారం కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రజల బాగోగులు, వారి సమస్యలు పట్టించుకోని వారిని ప్రజలు ఇంకా ఆదరించడం సిగ్గుచేటన్నారు. కూటమిప్రభుత్వం వచ్చాక మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల్ని తిరిగి పంచాయతీలుగా కొనసాగేలా చర్యలు తీసుకుందన్నారు. గణపవరంలో ప్రతినెలా కోటిరూపాయలు వరకు పింఛన్లే అందిస్తున్నామన్నారు. అన్నదాతా సుఖీభవ, తల్లికి వందనం సాయం ఎంతోమందికి అందిందన్నారు. ప్రభుత్వ పథకాలు అనుభవించేవారంతా పార్టీలకు అతీతంగా మంచిచేసేవారికి మద్దతు ఇవ్వాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. పనిచేసే నాయకుడిని మోసంచేస్తే రాష్ట్రానికి, మీ బిడ్డల భవిష్యత్ కే నష్టమనే వాస్తవాన్ని ప్రజలు గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. జగన్ అధికారంలో ఉన్నంతకాలం రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు లేక తలవంచుకొని బతికారని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాకే నిరుద్యోగ యువతకు తమ భవిష్యత్ పై నమ్మకం ఏర్పడిందన్నారు. వైసీపీ సానుభూతిపరులు కూడా తమ బిడ్డల భవిష్యత్ కోసం చంద్రబాబు నాయకత్వాన్ని బలపరచాలని ప్రత్తిపాటి హితవుపలికారు.

### ఎంపీ కృష్ణదేవరాయలు, ఐఏఎస్ కృష్ణలకు కితాబు

నరసరావుపేట ఎంపీ కృష్ణదేవరాయలు మంచి ఆలోచనలున్న గొప్ప నాయకుడన్న ప్రత్తిపాటి, అలాంటి నాయకుడు మనకు ఎంపీగా ఉండటం నిజంగా ప్రజలకు మంచిదన్నారు. దురాలోచన కలిగిన నాయకులు దోచుకుందామనుకునేవారితో ఎంత నష్టపోయామో ఇప్పటికైనా ప్రజలు ఆలోచించకుంటే ఎలాగని ప్రత్తిపాటి ప్రశ్నించారు. ఐఏఎస్ కృష్ణతేజ నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు సహాయసహకారాలు అందిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, బీజేపీ నాయకులు జయరామి రెడ్డి, నాదెండ్ల మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, రూరల్ మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, గంగా శ్రీనివాసరావు, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల రమణ, సొసైటీ ఛైర్మన్లు నల్లమోతు హరిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు వీర రెడ్డి , అంబటి సొంబాబు, మద్దుమలా రవి, కెల్లంపల్లి ఆచయ్య, వలేటి హిమవంతరావు, జాన్ పాల్, గాలి బుచ్చయ్య , లీలా కృష్ణ, డైరెక్టర్ పూర్ణే హనుమంతరావు, యమర్తి ధర్మారావు, కోడె మణి, బొప్పుడి చంద్ర, గంజి శ్రీనివాసరావు, గొట్టిపాటి బాబు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.











## ఘనంగా సొసైటీ పాలకవర్గం ప్రమాణస్వీకారోత్సవం

వినుకొండ, (చైతన్యరథం): నియోజకవర్గంలోని శావల్యాపురం మండలం కారుమంచి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) నూతన ఛైర్పర్సన్ పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవం ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన ఛైర్పర్సన్ మరియు డైరెక్టర్లతో ఆయన ప్రమాణస్వీకారం చేయించారు.

### పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ

జీవీ మాట్లాడుతూ, పీఏసీఎస్లు రైతులకు అందించే సేవలను మెరుగుపరచడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన పాలకవర్గానికి ఆయన అభినందనలు తెలిపారు. పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జున రావు నాయుకులు, అధికారులు,రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీఎన్పురంలో ఇంటింటికీ టీడీపీ

### పాల్గొన్న పార్టీ నేతలు

బీఎన్ కండ్రిక, (చైతన్యరథం): 'సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా ఆదివారం బిఎన్ కండ్రిగ మండలం పుత్తేరి, పివి కండ్రిగ, అలతూర్ విఎస్ పురం గ్రామ పంచాయతీల పరిధిలో సత్యవేడు నియోజకవర్గం టీడీపీ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ శ్రీ కూరపాటి శంకర్ రెడ్డి గారు ఇంటింటికి వెళ్లారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు... వృద్ధులు, మహిళలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తక్కువ సమయంలోనే సుపరిపాలన ద్వారా సత్యవేడు నియోజకవర్గ ప్రజలతోమమేకమయ్యారు. కూరపాటి శంకర్ రెడ్డి. టిడిపి నాయకులు కార్యకర్తలను ముఖ్యంగా టిడిపి మహిళా నాయకురాలను సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో అందరినీ కలుపుకొని పోతూ ప్రచారాన్ని మండలాలలో జోరుగా నిర్వహిస్తున్నారు.

## జోరు వానలోనూ ఆగని ఇంటింటికీ టీడీపీ



మైలవరం, (చైతన్యరథం): ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సూచనలతో ఎన్టీఆర్ జిల్లా, మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండలం పినపాక గ్రామంలో స్దానిక తెలుగుదేశం పార్టీ నాయకులు 126 వ బూత్ పరిధిలోని అడవి లోయ, కడింపోతవరం, తదితర ప్రాంతాల్లో ప్రతి ఇంటికి వెళ్ళి రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సర కాలంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తల్లికి వందనం, దీపం పథకం అన్నదాత సుఖీభవ తదితర పథకాలను వివరించగా, గ్యాస్ సిలిండర్ల సబ్సిడీ డబ్బులు, అన్నదాత సుఖీభవ నిధులు వారి ఖాతాలో జమ అయినట్లు తెలిపి సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలు గత కొన్ని రోజులుగా ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో అనేక కార్యక్రమాలు పూర్తి చేసి సుపరిపాలన అందించింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాలి శ్రీనివాసరావు, కలేకూరి రవి కుమార్, బూత్ కన్వీనర్ నక్కనబోయిన సాంబశివరావు, కుటుంబ సాధికార సారధులు



సింహాద్రి సాంబశివరావు, గుండమాల రవిబాబు, పెసరమల్లి రాజు, నక్కనబోయిన కిషోర్, ఎన్టీఆర్ జిల్లా ఐటీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి నక్కనబోయిన దుర్గా జగదీష్ పాల్గొన్నారు.

# ఈ నెల 15 నుండి, స్త్రీశక్తి పథకం అమలు

### సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!

కలిగిరి, (చైతన్యరథం): అక్క చెల్లెమ్మలకు ఈ నెల 15వ తేదీ నుండి నుండి స్త్రీశక్తి పథకం అమలవుతుందని, ఈ పథకాన్ని ఆడపడుచులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఆదివారం కలిగిరి మండలం ఎరుకల రెడ్డి పాలెంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మండలం మరియు గ్రామ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొని గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి అక్క చెల్లెమ్మలు, అన్నదమ్ములు, అవ్వ తాతలను, ఆప్యాయంగా పలకరించారు. రాష్ట్ర ప్రభుత్వం



ప్రవేశపెడుతున్న సూపర్ సిక్స్ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ, పథకాల గురించి ఆరా తీశారు. అన్ని పథకాలు అందుతున్నాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అద్భుతమైన పాలన అందిస్తున్నారని మహిళలు అవ్వ తాత లు అన్నదమ్ములు ఆనందం వ్యక్తం చేశారు. ఇల్లు లేని నిరుపేదలు, స్థానిక సచివాలయంలో, అర్జీలు అందజేసి అప్లై చేసుకోవాలన్నారు. హౌసింగ్ ద్వారా ఇళ్ల నిర్మాణం చేపడతామని చెప్పారు. స్థలం లేని వారికి కూడా రెవెన్యూ అధికారులు స్థలాన్ని మంజూరు చేస్తారని తెలిపారు. పి-4 విధానంలో, నాలుగు బంగారు కుటుంబాలను దత్తకు తీసుకుంటానని ఆ గ్రామానికి చెందిన షేక్ ఖాజా మస్తాన్ తెలియజేయగా ఆయనను ప్రత్యేకంగా ఎమ్మెల్యే అభినందించారు. ఇటువంటి దాతలు ఇంకా ముందుకు రావాలని బంగారు కుటుంబాలను దత్తకు తీసుకోవాలని తెలియజేశారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పేదరికం నుండి బయట పడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, రావుల కొల్లు సర్పంచ్ పీవీ నాయుడు, బొల్లినేని వెంకట రామారావు, చేవూరు జనార్దన్ రెడ్డి, మస్తాన్ రెడ్డి, గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.




# పరిమళించిన మానవత్వం

### సొంత నిధులతో పెన్షన్ అందచేసిన ముత్తుముల

గిద్దలూరు, (చైతన్యరథం): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నల్లబండబజారు, 17వ వార్డుకు చెందిన పెసరపాటి మహేష్‌కు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తన సొంత నిధుల నుండి రూ. 4వేలుపెన్షన్ అందచేశారు. ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతున్న మహేష్ ఎమ్మెల్యేని సంప్రదించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ. పది వేలు ఆర్థిక సహాయం అందచేసి, ప్రభుత్వం నుండి పెన్షన్ మంజూరు అయ్యేంత వరకు తన సొంత నిధుల నుండి పెన్షన్ అందచేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు మహేష్ వైద్యశాలలో చికిత్స అనంతరం ఆదివారం ఎమ్మెల్యే వారికి పెన్షన్ అందచేశారు. ప్రతి నెల ఇంటి వద్దనే పెన్షన్ అందచేస్తామన్నారు.

# తెలుగు సినీ ఖ్యాతిని పెంచిన నటశిఖరం బాలయ్య

### నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి

నెల్లూరు, (చైతన్యరథం): తెలుగు చలనచిత్ర ఖ్యాతిని జాతీయస్థాయికి తీసుకెళ్లిన నటుడు నందమూరి బాలకృష్ణ అని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. ఉత్తమ తెలుగు సినిమా కేటగిరీలో బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరికి జాతీయ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రపంచ స్థాయి నటుడు బాలకృష్ణ అని అయన అన్నారు. జాతీయ అవార్డు రావడంతో నర్తకి సెంటర్లో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాలను సమూలంగా మార్చింది ఎన్టీఆర్ అయితే..



చలన చిత్ర రంగాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్ళిన ఘనత బాలకృష్ణకి దక్కుతుందన్నారు.. బసవతారకం హాస్పిటల్ ద్వారా నిరుపేదలకు నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్న బాలకృష్ణ, కళామతల్లి కోసం అనేక కార్యక్రమాలు చేస్తున్నారని వెల్లడించారు. ప్రత్యక్ష రాజకీయాలలోకి దిగి మూడుసార్లు ఎమ్మెల్యే అయిన ఏకైక సినీ నటుడు బాలకృష్ణ అంటూ ప్రశంసించారు. రాజధాని లో కూడా క్యాన్సర్ హాస్పిటల్ స్థాపించేందుకు బాలకృష్ణ ప్రయత్నాలు చేస్తున్నారని, త్వరలోనే హాస్పటల్ నిర్మాణం జరుగుతుందని కోటంరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. తనను నమ్ముకున్న వాళ్ళు, అభిమానులు ప్రజలు బాగుండాలని నిరంతరం కోరుకునే బాలకృష్ణ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోటంరెడ్డి ఆకాంక్షించారు. బాలకృష్ణతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండటం తన పూర్వజన్మలో చేసుకున్న అదృష్టం అన్నారు. దేహంలో ఊపిరి ఉన్నంతవరకు బాలకృష్ణ వెంటే నడుస్తానని ఈ సందర్భంగా కోటంరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ అభిమానులు తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ఆటోమొబైల్ కార్మికుడికి మాలేపాటి చేయూత

దగదర్తి, (చైతన్యరథం): గ్రామ వాస్తవ్యులు బైక్ మెకానిక్ షాపు నడుపుతున్న షేక్ హజరత్ అతని షాపులో పనిచేయుటకు మోటర్ అవసరమైన నేపథ్యంలో దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మాలేపాటి రవీంద్రనాయుడు దాతృత్వంతో అతనికి నూతన మోటారును ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాలేపాటి సుధాకర్ వారికి మోటర్ ను అందించారు. వీరితోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు వట్టిగుంట గోపాల్, వర్షినేని కృష్ణ, చావ వెంకటేశ్వర్లు, ఐత్తల ఏడుకొండలు, మన్నూరు సుబ్బయ్య, షేక్ బషీర్, షేక్ చినీషా,



తాటిచెట్ల వెంకటేశ్వర్లు, మొలతాటి పవన్, యాకశిరి వెంకయ్య, కామినేని మనోహర్, యామల శ్రీను, యామల కుప్పస్వామి, షేక్ మీరయ్య, షేక్ సుభాన్ తదితరులు ఉన్నారు.

# మతసామరస్య సారథులు

### షేక్ ఖాజా మస్తాన్, నూర్జాన్ దంపతులు, అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే సురేష్

కలిగిరి, చైతన్యరథం): మండలం ఎరుకుల రెడ్డిపాలెం గ్రామానికి చెందిన షేక్ ఖాజా మస్తాన్, నూర్జాన్ దంపతులు అందరికీ ఆదర్శనీయులని ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఆదివారం కలిగిరి మండలం ఎరుకుల రెడ్డి పాలెంలో షేక్ ఖాజా మస్తాన్ నూర్జాన్ దంపతుల ఆధ్వర్యంలో నిర్మించిన అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా జరుగుతున్న దాన్యాధివాసం, క్షీరాదివాసం, అభిషేక కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పుట్టినగడ్డ రుణం తీర్చుకోవాలన్న సంకల్పంతో కులమతాలకు అతీతంగా అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని గ్రామంలో నిర్మించి, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామస్తులంతా ఐకమత్యంతో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ఆ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు అందుకోవడం శుభ పరిణామం అన్నారు. ఇటువంటి కార్యక్రమాలను చేసుకోవడం భక్తికి ప్రతీక గా నిలుస్తుంది అన్నారు. ఇదే సంకల్పంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, రావుల కొల్లు సర్పంచ్ పీవీ నాయుడు, చేవూరు జనార్దన్ రెడ్డి, మస్తాన్ రెడ్డి, గ్రామ పెద్దలు ఇతర నాయకులు మహిళా భక్తులు ఉన్నారు.



# వైసీపీ మూకలు చౌకబారు రాజకీయాలు మానుకోవాలి

### వైసీపీ నేతలకు డాక్టర్ నూకసాని బాలాజీ హితవు

ఒంగోలు, (చైతన్యరథం): ఐదు సంవత్సరాల వైసీపీ విధ్వంసమైన పాలన చూసి ప్రజలు చెప్పుతో కొట్టినట్టు 11 సీట్లకే పరిమితం చేసినా ఇంకా బుద్ధి రాలేదా అని తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ వైకాపా నేతలపై ధ్వజమెత్తారు. 75 ఏళ్ల వయసులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎర్రటి ఎండలో అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించి పొలం గట్టున రైతులతో మాట్లాడితే వైకాపా జిల్లా అధ్యక్షుడు శివప్రసాద్ రెడ్డికి సినిమా సెట్టింగ్‌లా కనిపించిందా అంటూ మండిపడ్డారు. ఒంగోలులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైకాపా తీరుపై నూకసాని నిప్పులు చెరిగారు. ప్రతి రైతుకు మేలు చేసేలా పంట పెట్టుబడి సాయం కింద 20వేలు ఇచ్చే విధంగా ఎన్నికలలో హామీ ఇచ్చారని, దానిలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దర్శి నియోజకవర్గం దర్శి మండలం తూర్పు వీరాయపాలెంలోని రైతుల సమక్షంలో అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో రైతులకు మేలు కోసం 46లక్షల 85వేల 838 రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేశారన్నారు. కానీ జిల్లా వైసీపీ నాయకులు దానిని అభినందించాల్సింది పోయి సినిమా సెట్టింగ్‌లా ఉందని అనడం చౌకబారు రాజకీయాలకు నిదర్శనమని అని అన్నారు. సూపర్-6 హామీల్లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ వస్తున్నారన్నారు. వృద్ధులకు




4000 పెన్షన్, సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు, ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.. ఇలా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్న కూటమి ప్రభుత్వ పాలన చూసి వైసీపీ నాయకులకు భయం పట్టుకుందన్నారు. అందుకనే చౌక బారు రాజకీయాలు చేస్తున్నారని నూకసాని అన్నారు. బూచేపల్లి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని నోటికి ఏది వస్తే అది మాట్లాడితే గుణపాఠం చెప్పి తీరుతామని హెచ్చరించారు. మీ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని 10 లక్షల కోట్ల అప్పుల్లో ముంచితే మా సమర్థవంతమైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ట్రీమ్ లైన్ చేస్తూ సూపర్-6 పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. జగన్ వీధి రౌడీలా వ్యవహరించి తన పార్టీ కార్యకర్తలను రెచ్చగొడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రయత్నం చేస్తున్నారని అలా చేస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని హెచ్చరించారు. ఇకనైనా వైసీపీ నాయకులు విద్వేష రాజకీయాలను మానుకొని జిల్లా అభివృద్ధి కోసం సలహాలు సూచనలు తెలియజేసి పాటుపడాలని హితవు పలికారు.



# కృషి, పట్టుదలతో ఏదైనా సాధించవచ్చు



పెనుకొండ, (చైతన్యరథం): కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసం ద్వారా ఏ విజయాన్ని అయ్యిన సాధించవచ్చని మంత్రి సవిత అన్నారు. ఇటీవల విడుదలైన కానిస్టేబుల్ ఫలితాల్లో పెనుకొండ నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 25 మందికి పైగా సివిల్, ఏపీఎస్పీ కానిస్టేబుల్ ఉద్యోగాలు పొందారు. వారిని పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో సవిత ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ లక్ష్యాన్ని నిర్దేశించుకొని, నిరంతరం శ్రమించి విజయాన్ని సాధించడం అభినందనీయమని తల్లిదండ్రులకు కలలు నెరవేర్చడం చాలా సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు ఉద్యోగాలు పొందిన కానిస్టేబుల్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి చెరువు నీటి సరఫరా సమస్యకు శాశ్వత పరిష్కారం

తలుపుల, (చైతన్యరథం): హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు నుంచి ఎర్రబల్లి చెరువుకు నీళ్లు వచ్చేలా చేసి శాశ్వత పరిష్కారం చేశామని ,ప్రజలు సమస్య తెలిపిన 24 గంటల్లోనే సమస్య పరిష్కార చర్యలు చేపట్టామని ఇద్దరు ముఖ్యమంత్రులు ఉండి కూడా సమస్యను పరిష్కరించలేక పోయారని నియోజక గురించి మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం తలుపుల మండలం దాంపల్లె వద్ద ఉన్న హెచ్ఎన్ఎస్ఎస్ 420.2 కిలోమీటర్ నుంచి దాదాపు 15 కిలో మీటర్ల దూరంలో ఎర్రబల్లె చెరువు ఉందని అక్కడ నుంచి నీటిని విడుదల చేసేందుకు పుష్కలంగా ఉన్న అవకాశాలను అధికారులతో కలసి బిటెక్ రవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎర్రబల్లి చెరువుకు కింద ఉన్న ఆయకట్టు కలిగిన గ్రామాల ప్రజలు ఇద్దరు సిఎంలుగా పని చేసిన కూడా యర్రబల్లె చెరువుకు నీళ్లు వదలలేక పోయారు అన్నారు. యర్రబల్లె, నలపురెడ్డిపల్లె,మోటున్నతల పల్లె గ్రామాల ప్రజల కోరిక మేరకు కూటమి ప్రభుత్వం దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం చూపించామన్నారు. ఎర్రబల్లె చెరువుకు నీటిని నింపడానికి ప్రస్తుతం ఉన్నటువంటి చిత్రావతి కుడి బ్రాంచ్ కెనాల్ నుంచి కేవలం ఎత్తిపోతల పథకం ద్వారా కావలసిన నీళ్లను ఇవ్వలేక పోతునందున దీనికి పరిష్కారం వైపు అధికారులతో చర్చించి సాధ్య సాధ్యలను పరిశీలించగా హెచ్ ఎన్ ఎస్ ఎస్ నుండి జి ఎన్ ఎస్ ఎస్ నుంచి వయా చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా మెయిన్ కెనాల్ 386 వద్ద పంప్ చేసి అక్కడ నుంచి 420.2 కిలో మీటర్ల వద్ద ఒక గేట్ వాల్ ఏర్పాటు చేసి నీటిని విడుదల చేయడానికి స్థానిక గ్రామాల ప్రజలను స్థానిక ఎమ్మెల్యే లను ఒప్పించామన్నారు. కడప జిల్లా పర్యటనకు సీఎం చంద్రబాబు నాయుడు వచ్చినప్పుడు విషయాన్ని నీటిపారుదల అధికారుల పర్యవేక్షణలో సిఎం సూచనల మేరకు, అన్ని అధికారులు కలిసి యర్రబల్లె చెరువుకు నీరును ఇవ్వడానికి అనుసంధానించడానికి ఏ ప్రదేశంలో గేట్ ను ఏర్పాటు చేయాలో నిర్ణయించారన్నారు. హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువకు ఎప్పుడు నీళ్లు వచ్చిన కూడా యర్రబల్లె చెరువుకు నీళ్లు విడుదల చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తద్వారా యర్రబల్లె పరిసర గ్రామాలు అన్ని గ్రామాలకు భూగర్భ జలాలు సమృద్ధిగా ఉంటాయి అని దానితో శాశ్వతంగా సాగు నీటి సమస్య, తాగునీటి సమస్య పరిష్కారం లభిస్తుందని అన్నారు. మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరి వెంకట్రామిరెడ్డి, టీడీపీ నాయకులు పుష్పనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పేదల పాలిటఆపద్బాంధవుడు చంద్రబాబు



## హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి

ధర్మవరం, (చైతన్యరథం): ముదిగుబ్బ మండలం ముదిగుబ్బ గ్రామానికి చెందిన కరణం దిలీప్ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్) ద్వారా 8, 64,764 ఎనిమిది లక్షల అరవై నాలుగువేల ఏడువందల అరవై నాలుగు రూపాయలు చెక్కును హిందూపురం పార్లమెంట్ సభ్యుడు బీకే పార్థసారథి నివాసంలో ఎంపీ పార్థసారథి దిలీప్ కుటుంబానికి అందచేశారు. ఈ సందర్భంగా దిలీప్ కుటుంబ సభ్యులు సీఎం చంద్రబాబు నాయుడు, పార్థసారథికి కృతజ్ఞతలు తెలియజేశారు.



**పులివెందుల తెలుగుదేశం పార్టీ జడ్పీటిసిగా పోటీ చేస్తున్న మారెడ్డి లతా రెడ్డిని గెలిపించాలని అచ్చివెల్లి గ్రామంలో ప్రచారం చేపట్టిన తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, అభ్యర్థి లతా రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారంలో పాల్గొన్న పులివెందుల నియోజకవర్గం అబ్జర్వర్ సామకోటి ఆదినారాయణ**

# హత్యా రాజకీయాలు మానుకుంటే మంచిది

**20ఇయర్స్ జైలు ప్లానింగ్ అంటే.. హత్యలు చేస్తావాఅలాంటి ఆలోచనలు మానుకో ప్రకాష్ రెడ్డి.. జాగ్రత్తగా ఉండుచరిత్రను వక్రీకరించి రెచ్చగొడుతున్నావ్..**
**ఎమ్మెల్యే సునీత ఆగ్రహం, నీలాగా మీ అధినేతకు, మీ ఛానల్‌కు విలువలు - విశ్వసనీయతలు లేవు, మహిళల్ని కించపరిచిన వారికి పరామర్శలా.. జగన్ పై ధ్వజం**



రాప్తాడు, (చైతన్యరథం): 20సంవత్సరాల పాటు జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానంటూ ప్రకాష్ రెడ్డి బహిరంగంగా మాట్లాడుతున్నారంటే.. మళ్లీ హత్యలు చేసేందుకు సిద్ధమైనట్టు కనిపిస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి చేసిన వ్యాఖ్యల మీద ఆమె తీవ్రంగా స్పందించారు. తన క్యాంప్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ 20ఏళ్లు జైలులో ఉండాలంటే హత్యలు చేసే వెళ్లాలి.. అలాంటి ఆలోచనలు ఏమైనా ఉంటే మానుకొని జాగ్రత్తగా ఉండు ప్రకాష్ రెడ్డి అంటూ హెచ్చరించారు. మేము నీలాగా ఆలోచిస్తే.. నువ్వు ఇంత స్వేచ్ఛగా మాట్లాడగలుగుతావా అని ప్రశ్నించారు. గతంలో జరిగిన చరిత్రను వక్రీకరిస్తూ... మీ పార్టీ నాయకులు, కార్యకర్తలను రెచ్చగొడుతున్నావంటూ మండిపడ్డారు. పరిటాల రవి తన ప్రాంతానికి ఏం చేశారు.. ప్రజలకు ఎలాంటి పరిస్థితుల్లో అండగా నిలిచారన్నది ఎవర్నడిగినా చెబుతారన్నారు. నువ్వు చేసిన పాపాలు పండాయని.. జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. మా ప్రభుత్వంలో అంతా చట్ట ప్రకారం ఉంటుంది కాబట్టే.. నీ జైలు బాటకు కాస్త సమయం పడుతోందన్నారు. మేము నీలా అధికారాన్ని అడ్డం పెట్టుకుని.. దౌర్జన్యాలు, దోపిడీలు చేయలేదన్నారు. నన్ను చూసి ప్రజలు, టీడీపీ నాయకులు భయపడటం లేదని.. తప్పు చేసి నీలాగా తప్పించుకుని తిరుగుతున్న వారే భయపడుతున్నారన్నారు. తప్పులు చేసి, దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడే వారికి ఎప్పటికీ నేను నా కుమారుడు సింహస్వప్నమేనని.. ఇందులో ఎలాంటి మార్పు ఉండదన్నారు. అది మాకు పరిటాల రవి నుంచి వారసత్వంగా వచ్చిందన్నారు. మేము ఎవర్నైనా బెదిరించి ఉంటే చూపించాలని సవాల్ విసిరారు. రైతుల గురించి ప్రేమ ఒలకబోస్తున్న నువ్వు ఐదేళ్లలో ఎందుకు పేరూరు ప్రాజెక్టు విషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని నిలదీశారు. రాక్రీట్ సంస్థ ద్వారా పేదలు, ప్రభుత్వ సొమ్ము దోపిడీ చేసి ఇప్పుడు తగుదనమ్మా అంటూ బయలుదేరావని ఎద్దేవా ఇప్పటికైనా హత్యా రాజకీయాలు, రెచ్చగొట్టే చర్యలు మానుకుని.. ప్రజలకు ఏం చేస్తున్నామన్న దానిపై మాట్లాడితే బాగుంటుందన్నారు.

### మహిళల్ని కించపరిచిన వారికి పరామర్శలా

మాట్లాడితే విలువలు - విశ్వసనీయత అనే జగన్ రెడ్డి ఒక మహిళా ఎమ్మెల్యేను సభ్య సమాజం తలదించుకునేలా ఒక వ్యక్తి మాట్లాడితే.. అతన్ని పరామర్శించేందుకు నెల్లూరు జిల్లాకు వెళ్లారని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డిని ఎందుకు పరామర్శించేందుకు వెళ్లావో సూటిగా సమాధానం చెప్పగలవా అంటూ నిలదీశారు. పైగా అక్కడికి వెళ్లి నిస్సిగ్గుగా ప్రభుత్వంపై నిందలు వేసిన జగన్ రెడ్డి తీరు చూసిన మహిళలు అసహ్యించుకున్నారన్నారు. మహిళలను గౌరవించలేని వైసీపీ పార్టీని చూసి ప్రజలు ఛీదరించుకుంటున్నారని.. ఒక్క సారి ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. ఆస్తి కోసం తల్లి, చెల్లి మీద వేసిన కేసులో విజయం సాధించిన వీరుడు లా కనీసం మానవత్వం లేకుండా ప్రచారం చేసుకుంటున్న నీకు విలువలు, విశ్వసనీయత ఉన్నాయా అని నిలదీశారు. సాక్షి పత్రికలో వస్తున్న వార్తలు చూస్తుంటే జనం అసహ్యించుకుంటున్నారని.. ఇది విలువలు గురించి మాట్లాడే భారతి రెడ్డికి తెలుసా అని ప్రశ్నించారు. బంగారుపాళ్యంలో రైతుల కష్టం మామిడి కాయలు దొంగలించి, తొక్కించిందే చాలక మద్దతు ధర లేక రైతులు పారబోశారంటూ తప్పుడు ప్రచారం చేశారన్నారు. పరిశ్రమలకు భూములు కేటాయించినా, ఉచితంగా ఇసుక సరఫరా చేస్తున్నా, మద్యం కుంభకోణంలో వైసీపీ నాయకులు అడ్డంగా నోట్ల కట్టలతో దొరికినా, అరాచకాలతో ఐదేళ్లు వైసీపీ నేతలు పేట్రేగిపోయినా ఒక్క రోజైనా మీ పత్రికలో వార్త వచ్చిందా అంటూ నిలదీశారు. అసలు జగన్ రెడ్డి మొదలుకొని ఆ పార్టీకి సంబంధించిన కరపత్రిక సాక్షి వరకు ఆ పార్టీలో వారికి ఎవరికీ విలువలు, విశ్వసనీయత లేవని సునీత అన్నారు.

## గడ్కరీ ఇంట్లో బాంబు పెట్టా

**అప్రమత్తమైన పోలీసులు.. నకిలీ బెదిరింపుగా గుర్తింపు**



కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ నివాసానికి బాంబు బెదిరింపు రావడం కలకలం సృష్టించింది. నాగపూర్‌లోని గడ్కరీ నివాసంలో బాంబు పెట్టినట్టు ఓ వ్యక్తి కాల్ చేసి చెప్పడంతో అప్రమత్తమైన పోలీసులు బాంబ్ స్క్వాడ్ సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. ఎటువంటి పేలుడు పదార్థాలు దొరకకపోవడంతో అది నకిలీ బెదిరింపు అని తేల్చారు. అనంతరం ఫోన్ నంబర్ ఆధారంగా గంటల వ్యవధిలోనే పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. నకిలీ బెదిరింపు కాల్ చేసిన వ్యక్తిని నాగపూర్ తులసిబాగ్ రోడ్‌లోని మద్యం దుకాణంలో పనిచేసే ఉమేష్ విష్ణు రౌత్‌గా గుర్తించామన్నారు. విచారణ అనంతరం క్రైమ్ బ్రాంచ్ పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నట్టు పేర్కొన్నారు. బెదిరింపు కాల్ చేయడానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు.

## ఏమో.. ఆయన వేరే కారణాలు ఉన్నాయేమో!

**రాహుల్ వ్యాఖ్యలపై థరూర్ స్పందన**



భారత ఆర్థిక వ్యవస్థను ఉద్దేశించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన అనుచిత వ్యాఖ్యలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమర్థించడంపై ఆ పార్టీ ఎంపీ శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ వ్యాఖ్యలకు మద్దతివ్వడానికి రాహుల్‌కు మరేమైనా కారణాలు ఉండొచ్చన్నారు. అయితే, రాహుల్ అభిప్రాయంపై తాను ఎటువంటి వ్యాఖ్యలు చేయదలుచుకోలేదన్నారు. భారత్– అమెరికా సంబంధాలపై థరూర్ మాట్లాడుతూ.. వ్యూహాత్మక, ఆర్థిక భాగస్వామిగా వాషింగ్టన్ న్యూఢిల్లీకి చాలా ముఖ్యమైందన్నారు. ఎందుకంటే భారత్‌నుంచి అమెరికాకు దాదాపు 90 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులు ఎగుమతి అవుతున్నాయన్నారు. ఇరుదేశాల మధ్య సముచిత వాణిజ్య ఒప్పందం కుదిరేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా ఇటీవల థరూర్ –కాంగ్రెస్ మధ్య అభిప్రాయభేదాలు తెరపైకి వస్తున్నాయి. ఆయన వ్యవహార శైలిపై సొంత పార్టీలో అసంతృప్తి పెరుగుతున్నట్టు కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో రాహుల్‌పై థరూర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తుందనే కారణం చూపుతూ.. భారత నుంచి దిగుమతులపై ట్రంప్ 25శాతం సుంకాలతోపాటు పెనాల్టీలు విధించారు. ఈ క్రమంలోనే రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్యం చేసుకున్నా తనకు సంబంధం లేదన్నారు. ఇరు దేశాలు ఆర్థికవ్యవస్థలను మరింత పతనం చేసుకుంటున్నాయని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ ఆయన వ్యాఖ్యలను సమర్థించారు. దీనిపై భారత ప్రధాని మోదీ ఘాటుగా స్పందించారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఎదిగే దిశగా భారత్ పరుగులు పెడుతోందన్నారు. అంతేకాదు.. ట్రంప్ టారిఫ్ వేళ స్వదేశీ ఉత్పత్తులను పెంచాలంటూ పిలుపునివ్వడం తెలిసిందే.

# డబ్బుకోసం అడ్డదారులు!

*- ఉగ్రవాదులను పొగుడుతూ దారితప్పుతున్న కశ్మీరీ యువత*



ఫాలోవర్లను పెంచుకుని.. ప్రకటనదారుల నుంచి భారీగా ఆదాయాన్ని పొందేందుకు కాశ్మీరీ యువత కొత్త కుయుక్తులకు తెరలేపుతోంది. అందులో భాగంగా వేర్పాటువాదులను, ఉగ్రవాదులను పొగడటం వంటి రెచ్చగొట్టే కంటెంట్‌ను పోస్టు చేసి.. ఆదాయాన్ని పెంచుకునే తప్పుడు మార్గాలను అన్వేషిస్తున్నట్టు భద్రతా సంస్థలు గుర్తించాయి. సామాజిక మాధ్యమాల్లో కొంతమంది కశ్మీరీ యువత అడ్డదారులు తొక్కుతున్నారు. భావజాలంతో పని లేకుండా.. కేవలం ఫాలోవర్లు, ఆదాయం కోసమే ఇలా వ్యవహరిస్తున్నట్లు భద్రతా సంస్థలు చెబుతున్నాయి. ఇటువంటి ఖాతాలను నడిపిస్తున్న కొంతమంది యువకులను స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా.. ఈ వ్యవహారం వెలుగుచూసింది.

కరడుగట్టిన ఉగ్రవాది హిజ్బుల్ కమాండర్ బుర్హాన్ వానీ.. 2016లో భద్రతాబలగాల చేతిలో హతమైన విషయం తెలిసిందే. ఆన్‌లైన్‌లో పాలోవర్ల కోసం అటువంటి వ్యక్తుల ఫొటోలను వినియోగించడవంటి వ్యూహాలు అమలు చేస్తున్నట్టు సంబంధిత యువకులు విచారణలో అంగీకరించినట్టు సమాచారం. ఇలా దేశ విదేశాలనుంచి అనేకమంది ఫాలోవర్లను సంపాదించిన అనంతరం.. ఆ వ్యక్తుల ఫొటోలను తొలగించి పర్వతాలు, చినార్ చెట్లవంటి ఇతర ఫొటోలను ఉంచుతున్నట్టు గుర్తించామని అధికారులు తెలిపారు. కశ్మీర్ లోయలో ఈ కొత్త ధోరణి కలవరపెడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ నేపథ్యంలో వ్యక్తిగత ప్రయోజనాల కోసం సున్నితమైన అంశాలను వినియోగించే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు పోలీసులు తమ నిఘాను ముమ్మరం చేశారు. అదేవిధంగా.. పిల్లల భవిష్యత్తుపై దీని దుష్ప్రభావం గురించి కుటుంబాలకు అర్థమయ్యేలా వివరించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇటువంటి వ్యవహారంలో ఇటీవల ఏడుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. తల్లిదండ్రులముందే వారికి కౌన్సెలింగ్ ఇచ్చి విడిచిపెట్టినట్టు అధికారులు తెలిపారు.

కశ్మీర్ లోయలో రెచ్చగొట్టే ఫొటోలు ఉపయోగించే ఇన్‌ఫ్లుయెన్సర్ల సంఖ్య పెరుగుదల వెనుక ఆర్థికపరమైన కారణాలు ఉన్నట్టు అధికారులు భావిస్తున్నారు. ప్రకటనదారులనుంచి ఆదాయాన్ని పొందేందుకు.. ఈవిధమైన అక్రమ మార్గాలను అనుసరిస్తున్నట్టు వెల్లడించారు. ఇటువంటి ఇన్‌ఫ్లుయెన్సర్లలో చాలామంది సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలలో బ్రాండ్ పార్టనర్‌షిప్‌లపై ఆధారపడ్డారని తెలిపారు. సంబంధిత ఉత్పత్తుల గురించి ప్రచారం చేయడం, కంటెంట్లో వాటి ప్రస్తావన తీసుకురావడం వంటివి చేస్తున్నారని చెప్పారు.

## అసహజ మరణాల రికార్డులు ధ్వంసం

**పరిపాలనపరమైన ఆదేశాల మేరకు నాశనం చేశామన్న పోలీసులు**

**సిట్‌కు ఫిర్యాదులో పేర్కొన్న ఆర్టీఐ కార్యకర్త**



ధర్మస్థలలో దాదాపు 15 ఏళ్లలో చోటుచేసుకొన్న అసహజ మరణాల రికార్డులు మాయమయ్యాయి. ఈ విషయాన్ని సమాచార హక్కు చట్టం కార్యకర్త ఒకరు వెలుగులోకి తీసుకొచ్చారు. తాను వందకుపైగా యువతులు, మహిళల మృతదేహాలను పూడ్చానని ఓ పారిశుద్ధ్య కార్మికుడి ప్రకటన సంచలనం సృష్టిస్తున్న వేళ.. ఈ విషయం బయటకు రావడం గమనార్హం. బెళ్తంగడి పోలీసులు 2000–2015 మధ్య అసహజ మరణాల రికార్డును ఓ పద్ధతి ప్రకారం తొలగించినట్టు ఆర్టీఐ కింద చేసిన దరఖాస్తులో వెల్లడైంది. ఈమేరకు అన్ నేచురల్ డెత్ రిజిస్టర్‌లో ఆ వివరాలు ఉన్నాయని ఓ ఆంగ్లపత్రిక కథనంలో పేర్కొంది. ఇదే సమయంలో పెద్ద సంఖ్యలో అనుమానాస్పద, లెక్కలోకి రాని మరణాలు చోటు చేసుకొన్నట్టు ఆరోపణలున్నాయి. తాజాగా ఆర్టీఐ కార్యకర్త జయంత్ సిట్ వద్ద ఫిర్యాదు చేశారు. ఓ యువతి మృతదేహాన్ని అక్రమంగా పాతిపెట్టడం తాను చూశానని.. అధికారులు కూడా అక్కడే ఉన్నారని దానిలో పేర్కొన్నారు. దీంతో సిట్ ఫిర్యాదు నమోదు చేసి.. ఆ మృతదేహాన్ని వెలికి తీయాల్సి ఉంది. పోలీసుల పనితీరు తెలుసుకోవడానికి జయంత్ చాలాకాలం నుంచి ఆర్టీఐని వాడుకొంటున్నారు. ఆచూకీ గల్లంతైన వ్యక్తులు, వారి ఫొటోలను తాను చాలాకాలం క్రితమే బెళ్తంగడి పోలీసులను అడిగినట్టు చెప్పారు. కానీ, తమ వద్ద ఉన్న పత్రాలు, పోస్టుమార్టం రిపోర్టులు, వాల్‌పోస్టర్లు, నోటీసులు, ఫొటోగ్రాఫులు సాధారణ పరిపాలనపరమైన ఆదేశాల మేరకు నాశనం చేసినట్టు వారు చెప్పారన్నారు. దీంతో ఆగస్టు 2న సిట్ వద్ద ఫిర్యాదు నమోదు చేసినట్టు చెప్పారు. గతంలో ఓ యువతి మృతదేహం పోలీసులకు లభించగా.. దానిని నిబంధనలు ఉల్లంఘించి ఘోరంగా పాతిపెట్టారన్నారు. ఇప్పుడు మృతదేహ అవశేషాలు దొరికినా.. వాటిని ఎవరితో పోలుస్తారని ప్రశ్నించారు.

ధర్మస్థలలో తాను వందకు పైగా యువతులు, మహిళల మృతదేహాలను ఖననం చేశానని ప్రకటించిన ఒకప్పటి పారిశుద్ధ్య కార్మికుడు చూపించిన తొమ్మిది, పదో పాయింట్లలో శనివారం ఉదయంనుంచి సాయంత్రం వరకు తవ్వకాలు కొనసాగాయి. తొమ్మిదో ప్రాంతంలోనే తాను ఏడు మృతదేహాలను ఖననం చేశానని చెప్పడంతో కార్మికుల సాయంతో మధ్యాహ్నం వరకు మెల్లగా తవ్వకాలు చేయించారు. అక్కడ ఏమీ కనిపించకపోవడంతో మినీ బుల్డోజర్‌తో పనులు చేయించారు. అక్కడా ఏమీ లభించకపోవడంతో పదో ప్రాంతానికి వెళ్లి తవ్వకాలు కొనసాగించారు.

## ఓటరుకార్డు అప్పగించండి

**తేజస్వీకి ఎన్నికల సంఘం నోటీసులు**



బిహార్ ఓటర్ల జాబితా ముసాయిదాలో తన పేరు లేదని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ ఆరోపించడంపై కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి స్పందించింది. ఆ కార్డు అధికారికంగా జారీ చేసిందికాదని, సమగ్ర దర్యాప్తు జరిపేందుకు దానిని అప్పగించాలంటూ నోటీసులు జారీ చేసింది. "ఆగస్టు 2న పట్నాలో విలేకరుల సమావేశంలో తేజస్వీ చూపించిన గుర్తింపు కార్డు అధికారికంగా జారీ చేసింది కాదు. దీనిపై పూర్తిస్థాయి దర్యాప్తు చేసేందుకు ఆ కార్డును అప్పగించాలని కోరుతున్నాం" అని పేర్కొంటూ మాజీ డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్‌కు ఎన్నికల సంఘం అధికారులు లేఖ రాశారు. మరోవైపు తన ఓటరు కార్డు నంబరు మార్చారని తేజస్వీ చేసిన వాదనను జిల్లా కలెక్టర్ తిరస్కరించారు. 2020 అసెంబ్లీ ఎన్నికల సమయంలో దాఖలు చేసిన అఫిడవిట్‌లో పేర్కొన్న ఓటరు గుర్తింపు నంబరు కూడా ఇదేనన్నారు. మరోవైపు ఓటరు గుర్తింపు కార్డుపై తేజస్వీ యాదవ్ చేసిన ఆరోపణలపై బిహార్‌లోని ఎన్డీయే కూటమి పక్షాలు మండిపడ్డాయి. రెండు కార్డులు కలిగి ఉండటం చట్టవిరుద్ధమని, అందుకు ఆయనపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశాయి. రాహుల్ గాంధీ చెప్పిన 'ఆటమ్ బాంబు' ఇదేనా అని విమర్శలు గుప్పించాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విపక్ష కూటమి ఓటమి చవిచూస్తుందని, ఇటీవల ఈసీ చేపట్టిన ఎస్ఐఆర్‌ను అందుకు సాకుగా చూపేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించింది.

ఇటీవల ఈసీ ప్రకటించిన ప్రత్యేక సమగ్ర సవరణ జాబితాలో తన గుర్తింపు కార్డు నంబరు కనిపించలేదని, రాష్ట్రంలో 65 లక్షల ఓటర్ల పేర్లను తొలగించారని తేజస్వీ యాదవ్ ఆరోపించారు. దీనిపై స్పందించిన ఈసీ.. అవి నిరాధారమని స్పష్టం చేసింది. ముసాయిదా జాబితాలో 416 క్రమ సంఖ్య వద్ద తేజస్వి పేరు ఉందని, ఆయన చెప్పిన కార్డు పోర్జరీ చేశారా? అనే విషయంపై దర్యాప్తు చేస్తున్నామని తెలిపింది. ఈ క్రమంలోనే ఆ కార్డును తమకు అప్పగించాలంటూ లేఖ రాసింది.







భారీ వర్షాల నేపథ్యంలో ఉత్తరప్రదేశ్‌లోని పలు నగరాలను వరదలు ముంచెత్తుతున్నాయి. వారణాసి, ప్రయాగ్‌రాజ్‌లోని నివాస గృహాలను వరద నీరు చుట్టుముట్టింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాజాపూర్, చోటా బఘాడా ప్రాంతాల్లో వరదలు బీభత్సం సృష్టించాయి.

# రష్యాకు మళ్లీ భూకంపం

## బద్ధలైన అగ్ని పర్వతం - సునామీ హెచ్చరికలు జారీ



రష్యాలోని కురిల్ దీవులలో ఆదివారం భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 7.0 తీవ్రత నమోదైంది. జపాన్ వాతావరణ శాఖ, యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ ఈ విషయాన్ని వెల్లడించాయి. రష్యా అత్యవసర సేవల మంత్రిత్వ శాఖ పలు ప్రాంతాల్లో సునామీ హెచ్చరికలు జారీ చేసింది. ఇప్పటివరకు ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించి ఎలాంటి సమాచారం తెలియలేదు. భూకంపం ధాటికి పలు నగరాల్లోని భవనాలు ఊగిపోయాయని రష్యా మీడియా తెలిపింది. ప్రజలు భయభ్రాంతులకు గురై ఇళ్లనుంచి పరుగులు తీసినట్టు పేర్కొంది.

కొద్దిరోజుల క్రితం రష్యాతీరంలో భారీ భూకంపం సంభవించడం తెలిసిందే. రిక్టర్ స్కేల్‌పై 8.8 తీవ్రత నమోదైంది. ఈ భారీ భూప్రకంపనల ధాటికి రష్యా, జపాన్‌తోపాటు ఉత్తర పసిఫిక్‌లోని పలు తీర ప్రాంతాలను సునామీ తాకింది.

పసిఫిక్ ప్రాంతంలో 2011 తర్వాత ఇదే అత్యంత భారీ భూకంపమని నిపుణులు పేర్కొన్నారు. దాని ప్రభావంతోనే తాజాగా భూకంపం వచ్చినట్టు అధికారులు పేర్కొన్నారు. మళ్లీ ప్రకంపనలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

బద్దలైన అగ్నిపర్వతం..

రష్యాలోని కమ్చట్కా ద్వీపకల్పంలోని క్రాషెన్నికోవ్ అగ్నిపర్వతం శనివారం అర్ధరాత్రి బద్దలైనట్లు స్థానిక మీడియా వర్గాలు పేర్కొన్నాయి.

ఇటీవల సంభవించిన భారీ భూకంపం వల్ల దాదాపు 600 ఏళ్ల తర్వాత మొదటిసారి ఈ అగ్నిపర్వతం బద్దలైనట్లు రష్యా అత్యవసర సేవల మంత్రిత్వ శాఖ తెలిపింది. దీంతో 6 వేల మీటర్ల ఎత్తుకు బూడిద ఎగసిపడినట్లు వెల్లడించింది. మరో ఘటనలో కమ్చట్కా ద్వీపకల్పంలోని అత్యంత చురుకైన అగ్నిపర్వతం క్ల్యుచెవ్‌స్కీ బద్దలైంది.

# నా సమాధి నేనే తవ్వుతున్నా

- హమాస్ చేతిలో ఇజ్రాయెల్ బందీ పరిస్థితి
- వీడియోను విడుదల చేస్తూ హమాస్ హెచ్చరిక

ఇజ్రాయెల్-హమాస్ మధ్య కాల్పుల విరమణ వ్యవహారం కొలిక్కి రాకపోవడంతో గాజాలో పరిస్థితులు దారుణంగా మారిపోతున్నాయి. ఈ ఒప్పందం అమల్లోకి వస్తేనే బందీలను విడుదల చేస్తామని హమాస్ చెబుతుండగా.. తమవారిని విడుదల చేసేవరకు దాడులు చేస్తామని ఐడీఎఫ్ హెచ్చరిస్తోంది. ఈ నేపథ్యంలో నిర్బంధంలో ఉన్న బందీల పరిస్థితిని వివరిస్తూ హమాస్ ఇటీవల కొన్ని వీడియోలు విడుదల చేసింది. పరిమిత ఆహారంతోనే వారు కాలం వెల్లదీస్తున్నట్టు వాటిని చూస్తే అర్థమవుతోంది. బక్కచిక్కిన శరీరంతో ఉన్న ఇజ్రాయెల్ యువకుడు.. తన సమాధిని తానే తవ్వుకుంటున్నానని అందులో పేర్కొన్నాడు. ఓ భూగర్భ సొరంగంలో బందీగావున్న యువకుడు ఎవ్యతార్ డేవిడ్ (24) బక్కచిక్కిన శరీరం, మాట్లాడేందుకు ఇబ్బంది పడుతున్నట్టు వీడియోలో కనిపించింది. తాను ఎదుర్కొంటున్న దీనస్థితిని వివరిస్తూ.. "రోజురోజుకు నా శరీరం క్షీణిస్తోంది. కుటుంబంతో గడిపే పరిస్థితి కనిపించడం లేదు. విడుదలకు సమయం మించిపోతోంది. నా సమాధిని నేనే తవ్వుకుంటున్నా" అని పేర్కొన్నాడు. గత రెండు రోజుల వ్యవధిలో ఇలాంటి రెండు వీడియోలను హమాస్ విడుదల చేయగా.. కేవలం కాల్పుల విరమణ మాత్రమే వీరిని సజీవంగా ఉంచుతుందనే వ్యాఖ్యలు జోడించింది.

2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ మెరుపుదాడి అనంతరం కిడ్నాప్పకు గురైన వారిలో డేవిడ్ ఒకరు. దక్షిణ ఇజ్రాయెల్‌లోని నోవా మ్యూజిక్ ఫెస్టివల్లో పాల్గొన్న అతడు అపహరణకు గురయ్యాడు. దాదాపు రెండేళ్లుగా బందీగా కొనసాగుతున్నాడు. కొంతమందిని విడుదల చేసినప్పటికీ మరో 49మంది ఇంకా హమాస్ చెరలోనే ఉన్నట్లు ఇజ్రాయెల్ అధికారులు చెబుతున్నారు. తాజా వీడియోను చూసిన డేవిడ్ కుటుంబం.. సొరంగంలో ఎముకల గూడుగా మారాడని, బతికుండగానే సమాధి చేస్తున్నారంటూ వాపోయింది.

గాజాలో అన్నార్తుల మీద దాడులు చేస్తున్న ఇజ్రాయెల్ సైన్యం.. తమ బందీలను విడిచి పెట్టేంత వరకు దాడులు కొనసాగుతాయని హెచ్చరిస్తోంది. ఈ క్రమంలో మానవతాసాయ కేంద్రాలపైనా దాడులు కొనసాగిస్తోందనే ఆరోపణలు ఉన్నాయి. ఇలా గత రెండు నెలల వ్యవధిలో మానవతాసాయ కేంద్రాల వద్ద జరిగిన దాడుల్లో 859 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఐరాస నివేదిక వెల్లడించింది. పరిమిత స్థాయిలో ఆహార పదార్థాలు అందుతుండటంతో పంపిణీ కేంద్రాల వద్ద భీతావహ వాతావరణం ఏర్పడుతోంది. ఆహారం కోసం అసంఖ్యాకులు గుమిగూడటం, ఇదే సమయంలో ఇజ్రాయెల్ సేనలు కాల్పులు జరుపుతుండటంతో అమాయక ప్రజలు చనిపోతున్నారు. పౌష్టికాహార లోపం కారణంగా చిన్నారులు సహా పదుల సంఖ్యలో పాలస్తీనీయులు ప్రాణాలు కోల్పోతున్నారు.

# అన్ని నేరాలకు ఆమే మూలం

## బంగ్లా మాజీ ప్రధాని హసీనాపై మొదలైన విచారణ



బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా మానవాళికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడినట్టు 'ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ అభియోగాలు మోపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే నేడు ఆయా కేసుల్లో హసీనాపై విచారణను ప్రారంభించింది. తాత్కాలిక ప్రభుత్వం నియమించిన చీఫ్ ప్రాసిక్యూటర్ తాజుల్ ఇస్లాం.. హసీనాను అన్ని నేరాలకు మూలకేంద్రంగా పేర్కొన్నారు. ఆమెకు గరిష్ఠ శిక్ష విధించాలన్నారు. ఈ కేసుల్లో మాజీ హోంమంత్రి అసదుజ్జమాన్ ఖాన్ కమల్, మాజీ ఐజీపీ చౌదరి అబ్దుల్లా అల్ మామున్లు సహ నిందితులుగా ఉన్నారు. విద్యార్థుల ఆధ్వర్యంలో గత ఏడాది జులై-ఆగస్టులో జరిగిన ఉద్యమాన్ని అణచివేసేందుకు ప్రయత్నాలు చేసినట్లు హసీనా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. భారీ సంఖ్యలో ఉద్యమకారులను చంపించడం, హింసించడం వంటి నేరాభియోగాలను ఆమెపై మోపారు. వీటిపై ఐసీటీ నేడు విచారణను ప్రారంభించింది. హసీనా, అసదుజ్జమాన్లు ఇప్పటికే దేశాన్ని వీడారు. మామున్ ఒక్కరే కస్టడీలో ఉన్నారు. ఈ కేసులో సాక్షిగా మారేందుకు ఆయన అంగీకరించినట్లు తెలుస్తోంది. నిరసనల సమయంలో గాయపడిన వ్యక్తులు, ప్రత్యక్ష సాక్షులనుంచి ఆధారాలు సమర్పిస్తామని ప్రాసిక్యూషన్ తెలిపింది.

గత ఏడాది రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటుచేసుకున్న ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని పదవి కోల్పోయి, దేశం వీడిన షేక్ హసీనా.. భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. మరోవైపు హోంశాఖ మాజీ మంత్రి కూడా బంగ్లాదేశ్‌ను వీడారు. ఈ క్రమంలోనే స్థానికంగా నోబెల్ పురస్కార గ్రహీత యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైంది. ఆయా కేసుల్లో విచారణ కోసం హసీనాను అప్పగించాలని భారత్‌ను అభ్యర్థిస్తోంది. ఇదిలాఉండగా.. జులై 10న హసీనా, కమల్, మామున్లపై ఐసీటీ అభియోగాలను మోపింది. అంతకుముందు కోర్టు ధిక్కరణ కేసులో ఆమెకు ఆరు నెలల జైలు శిక్ష విధించింది.

# గాజకు మద్దతుగా సిడ్నీలో ర్యాలీ



ఇజ్రాయెల్ దాడులతో నిత్యం ప్రాణాలు కోల్పోతున్న గాజాలోని పాలస్తీనావాసులకు మద్దతుగా ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ప్రజలు భారీ ర్యాలీ నిర్వహించారు. వికీలీక్స్ వ్యవస్థాపకుడు జూలియన్ అసాంజే సహా అనేకమంది ప్రముఖులు, ప్రజలు గాజావాసులకు మద్దతు పలికారు. ప్రఖ్యాత సిడ్నీ హార్బర్ బ్రిడ్జిపైకి భారీగా చేరుకున్న నిరసనకారులు... గాజా వాసులకు మద్దతుగా బ్యానర్లు ప్రదర్శించారు. గాజాపై దాడులు ఆపాలని డిమాండ్ చేశారు. మానవతా సాయం అందేలా చూడాలని కోరారు. భారీ సంఖ్యలో వచ్చిన ప్రదర్శనకారులు తమ మార్గాన్ని మార్చుకోవడంతో.. సిడ్నీ హార్బర్ బ్రిడ్జిపై ట్రాఫిక్‌ను నిలిపివేశారు. ఇజ్రాయెల్ దాడుల్లో గాజాలో 60,400 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో సిడ్నీలో ర్యాలీ నిర్వహించారు.

# అమెరికాలో విషాదం

**అదృశ్యమైన భారత సంతతి వృద్ధులు మృతి**



అమెరికాలో న్యూయార్క్‌కు చెందిన నలుగురు భారత సంతతి వృద్ధులు అదృశ్యమైన ఘటన విషాదంగా మారింది. వెస్ట్ వర్జీనియాలోని ఓ ఆధ్యాత్మిక ప్రదేశానికి వెళ్తుండగా వారు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోయినట్టు మార్షల్ కౌంటీ పోలీసులు వెల్లడించారు. బాధితులు ఒకే కుటుంబానికి చెందిన ఆశా దివాన్ (85), కిశోర్ దివాన్ (89), శైలేష్ దివాన్ (86), గీతా దివాన్ (84)లుగా పోలీసులు గుర్తించారు. న్యూయార్క్‌లోని బఫెలో నుంచి వెస్ట్ వర్జీనియాలోని మార్షల్ కౌంటీలో ఉన్న ప్యాలెస్ ఆఫ్ గోల్డుకు బయలుదేరారు. ఈ క్రమంలో బిగ్ వీలింగ్ క్రీక్ రోడ్డులో వీరి వాహనం అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యింది. రోడ్డు పక్కన ఉన్న కట్టవైపు దూసుకెళ్లడంతో ఎవ్వరూ గమనించలేదని తెలుస్తోంది. జులై 29న అదృశ్యం కాగా వీరి వాహనం ప్రమాదానికి గురైనట్లు ఆగస్టు 2 రాత్రి పోలీసులు గుర్తించారు. ఆ నలుగురు చనిపోయినట్లు ధ్రువీకరించిన అధికారులు.. కారును కూడా స్వాధీనం చేసుకున్నారు.


అంతకుముందు వీరి అదృశ్యానికి సంబంధించి గాలింపు చేపట్టిన పోలీసులు వారి ఆచూకీ తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. దర్యాప్తులో భాగంగా చివరిసారిగా జులై 29న వీరు పెన్సిల్వేనియాలోని ఓ రెస్టారెంట్‌కు వెళ్లినట్లు సీసీ టీవీ దృశ్యాల ద్వారా గుర్తించారు. క్రెడిట్ కార్డును కూడా చివరిసారి అక్కడే వాడినట్లు తెలిసింది. నలుగురి ఆచూకీ కోసం ముమ్మరంగా గాలించిన పోలీసులు.. హెలికాప్టర్లనూ రంగంలోకి దించారు.

# మహావతార్‌ను పవన్ చూడాలి



సనాతన ధర్మంపై మంచి అవగాహనవున్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 'మహావతార్ నరసింహ' చిత్రాన్ని చూసి దాని గురించి మాట్లాడాలని నిర్మాత అల్లు అరవింద్ అన్నారు. శ్రీ మహావిష్ణువు నరసింహావతారం ఆధారంగా తెరకెక్కిన యానిమేషన్ మూవీని కన్నడ దర్శకుడు అశ్విన్‌కుమార్ తెరకెక్కిస్తే.. తెలుగులో అల్లు అరవింద్ విడుదల చేశారు. మంచి విజయాన్ని అందుకున్న సందర్భంగా నిర్వహించిన సక్సెస్ మీట్‌లో అరవింద్ మాట్లాడుతూ.. "హొంబలే ఫిల్మ్స్ సంస్థతో నాకు అనుబంధం ఉంది. నిర్మాత విజయ్ ఫోన్ చేసి, "మహావతార్ నరసింహా'ను తెలుగులో మీరు విడుదల చేయాలి" అని అడిగారు. వెంటనే ఓకే అన్నాను. సినిమా విడుదలైన రోజు మార్నింగ్ షోకి వచ్చిన ప్రేక్షకాదరణను దృష్టిలో పెట్టుకుని ఈవెనింగ్ కొన్ని షోస్ పెంచాం. మరుసటి రోజునుంచి మరిన్ని స్క్రీన్స్ పెంచుకుంటూ వెళ్తున్నాం. ఇటీవల హైదరాబాద్‌లోని ఓ మల్టీప్లెక్స్‌లో 200 మంది స్వాములు ఈ చిత్రాన్ని చూశారు. ఈ సినిమాకి ప్రమోషన్స్ చేయాల్సిన అవసరం లేదనిపించింది. ఈ సినిమా దర్శక, నిర్మాతలు ఎంతో కష్టపడ్డారు. 2021లో ఈ చిత్రానికి బీజం పడింది. ఒడిదొడుకులు ఎదుర్కొని, పట్టుదలతో సినిమాని మన ముందుకు తీసుకొచ్చారు" అని పేర్కొన్నారు. ఇలాంటి సినిమాని నిర్మించే అవకాశం వస్తే పవన్ కల్యాణ్‌తో చేస్తానని అల్లు అరవింద్ ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. సినిమాలను లైవ్ యాక్షన్‌తో తెరకెక్కించ డంతో పోలిస్తే యానిమేషన్‌తో తేలిక అని దర్శకుడు అశ్విన్ అభిప్రాయం వ్యక్తం చేశారు. రీసెర్చ్‌లో భాగంగా తెలుగు సినిమా 'భక్త ప్రహ్లాద'నూ చూశానని తెలిపారు. జులై 25న విడుదలైన సినిమా ఇప్పటి వరకూ దేశవ్యాప్తంగా రూ.790 కోట్లు (గ్రాస్) కలెక్షన్స్ చేసింది. దేశంలో అత్యధిక వసూళ్లు సాధించిన యానిమేటెడ్ సినిమాగా ఇప్పటికే రికార్డు నెలకొల్పింది. అమెరికాలోనూ ఈ చిత్రానికి గొప్ప స్పందన దక్కింది.

# మాస్‌జాతరనుంచి మరో పాట



హీరో రవితేజ తన కెరీర్‌లో 75వ చిత్రంగా 'మాస్ జాతర' చేస్తున్నాడు. భాను భోగవరపు దర్శకుడు. శ్రీలీల కథానాయిక. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న మూవీ పోస్ట్ ప్రొడక్షన్స్‌లో ఉంది. ఈ క్రమంలో చిత్ర బృందం ఆసక్తికర అప్‌డేట్ ఇచ్చింది. మూవీనుంచి 'ఓలే ఓలే' అంటూ సాగే పాట ప్రోమోను విడుదల చేయనున్నట్టు తెలిపింది. ఆదివారం ఈ విషయాన్ని తెలియజేస్తూ పోస్టర్‌ను పంచుకుంది. సోమవారం ఉదయం 11.08 గంటలకు దీనిని విడుదల చేయనున్నారు. అంతేకాదు, సినిమా విడుదల తేదీపైనా స్పష్టత వచ్చేసింది. టీమ్ పంచుకున్న పోస్టర్స్‌పై 'ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 27న విడుదల' అని తెలిపింది. దీంతో మూవీ వినాయకచవితి కానుకగా రావడం ఖాయమే. ఇందులో భాగంగానే ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేసినట్టు అర్థమవుతోంది. ఇటీవల విడుదల చేసిన ప్రచార చిత్రాన్ని తీర్చిదిద్దిన తీరును బట్టి.. ఇది మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబవుతున్నట్టు తెలుస్తోంది. 'ఇది అసలు సిసలైన మాస్ మహారాజా సినిమా. అభిమానులు, ప్రేక్షకులకు విందు భోజనం" అని చిత్రవర్గాలు చెబుతున్నాయి.

# కూలీ రియల్ హీరో లోకేశ్



రజనీకాంత్, లోకేశ్ కనగరాజ్ కాంబోలో రూపొందిన యాక్షన్ థ్రిల్లర్ కూలీ. ఆగస్టు 14న ఆడియన్స్ ముందుకొస్తున్న నేపథ్యంలో తాజాగా చెన్నైలో ట్రైలర్ విడుదల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రజనీకాంత్ మాట్లాడుతూ.. జీవితంలో తనకు ఎదురైన ఓ చేదు అనుభవాన్ని పంచుకున్నారు. "ఒకరోజు రోడ్డుపై నిలబడి ఉంటే, ఒక వ్యక్తి నన్ను పిలిచి, 'నా లగేజ్‌ను టెంపో వరకూ తీసుకెళ్తావా' అని అడిగాడు. నేను సరేనన్నాను. అతన్ని పరిశీలించి చూస్తే తెలిసిన వ్యక్తిలా అనిపించాడు. కొన్ని క్షణాల తర్వాత తను నేనూ ఒకే కాలేజ్‌లో చదువుకున్నామని అర్థమైంది. అప్పట్లో అతడిని నేను సరదాగా ఆటపట్టించేవాడిని. లగేజ్ టెంపో దగ్గరకు తీసుకెళ్లిన తర్వాత అతడు రూ.2 చేతిలో పెడుతూ ఒక మాట అన్నాడు. 'అప్పట్లో నీకున్న అహంకారం ఎవరికీ లేదు. నీకు ఆ రోజులు గుర్తున్నాయా?' అని అడిగాడు. నాకు కన్నీళ్లు ఆగలేదు. నా జీవితంలో ఎంతో బాధపడిన సందర్భమది" అని రజనీకాంత్ గుర్తు చేసుకున్నారు. నిజానికి "కూలీ సినిమాకు రియల్ హీరో లోకేశ్ కనగరాజ్. మూవీపై అంచనాలను పతాకస్థాయికి తీసుకెళ్లారు. విజయవంతమైన కమర్షియల్ దర్శకుడితో పనిచేయడం ఆనందంగా ఉంది. ఇందులో నటీనటులతో ఒక తుపాను సృష్టించాడు. లోకేశ్ ఈ కథ చెప్పడానికి నా దగ్గరకు వచ్చినప్పుడు 'నేను కమల్ ఫ్యాన్ సర్' అన్నాడు. 'నేను నిన్ను అడిగానా' అన్నాను. 'లేదు సర్. మామూలుగా చెప్పాను' అన్నాడు. 'ఈ స్టోరీలో పంచ్ డైలాగులు ఉండవు' అని ముందే చెప్పాడు. అప్పుడే అర్థమైంది ఇదొక ఇంటెన్సిటీ డ్రామా" అని రజనీకాంత్ అన్నారు.

ఇందులో కీలక పాత్ర పోషించిన ఆమిర్ ఖాన్ మాట్లాడుతూ.. 'లోకేశ్ నన్ను కలిసినప్పుడు ఈ కథ, రిలీజ్ డేట్ గురించి ఆయన్ను అడగలేదు. ఎందుకంటే ఇది రజనీసర్ ఫిల్మ్. అంతకుమించిన అంశం ఇంకేముంటుంది. నేను లోకేశ్‌ను అడిగింది ఒక్కటే. 'షూటింగ్ ఎప్పుడు మొదలు పెడుతున్నాం" అని చెప్పుకొచ్చారు. నాగార్జున, ఆమిర్‌ఖాన్, ఉపేంద్ర, శ్రుతిహాసన్, సత్యరాజ్, సౌబిన్ షాహిర్, మహేంద్రన్ తదితరులు నటిస్తున్న చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించారు. తాజాగా విడుదల చేసిన ప్రచార చిత్రం సినిమాపై అంచనాలను పెంచేసింది. 'కూలీ'తో లోకేశ్ మరో సరికొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించాడంటూ నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.



# ఓటీటీకి 'ఓహో ఎంథన్ బేబీ'

ఓటీటీ వేదికగా ప్రేక్షకులకు వినోదం పంచేందుకు రొమాంటిక్ కామెడీ 'ఓహో ఎంథన్ బేబీ' సిద్ధమైంది. తమిళ థియేట్రికల్ మూవీ ఇప్పుడు ఓటీటీలో తమిళ్, తెలుగు, కన్నడ, మలయాళం, హిందీలో సందడి చేయనుంది. నెట్‌ఫ్లిక్స్‌లో 8నుంచి స్ట్రీమింగ్ కానున్న సినిమా వివరాలు వెల్లడిస్తూ సదరు సంస్థ సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది. 'రొమాన్స్ ఉంది. ట్విస్టు ఉంది. డ్రామా ఉంది. హ్యాపీ ఎండింగ్ ఉందా?' అంటూ సినిమా కథాంశాలను ప్రస్తావించింది. తొలి ప్రయత్నంలోనే రుద్ర నటుడిగా ఆకట్టుకున్నాడు. అతడి సరసన హీరోయిన్ మిథిలా పాల్కర్ నటించింది. కృష్ణకుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమా జులై 11న థియేటర్లలో విడుదలైంది.

కథేంటంటే?: అసిస్టెంట్ డైరెక్టర్ అశ్విన్ (రుద్ర) దర్శకుడిగా మారేందుకు ప్రయత్నాలు చేస్తుంటాడు. అందులో భాగంగా.. హీరో విష్ణు విశాల్‌ను సంప్రదించి రెండు కథలు చెబుతాడు. అవి విష్ణుకు నచ్చవు. దీంతో మరో ప్రయత్నంగా తన ప్రేమకథనే వినిపిస్తాడు అశ్విన్. డాక్టర్ మీరా (మిథిలా పాల్కర్)తో బ్రేకప్ అయ్యే సీన్‌తో ప్రథమార్ధం ముగుస్తుంది. ఆ తర్వాత, అశ్విన్.. మీరాని కలిసేలా సినిమాని ముగించమని విష్ణు సూచిస్తాడు. అలా చేసేందుకు అశ్విన్ అంగీకరించడు. మరి, సినిమాని తెరకెక్కించేందుకు అశ్విన్‌కు విష్ణు అవకాశం ఇచ్చాడా? అశ్విన్- మీరా మళ్లీ కలిశారా? అన్నది మిగతా కథ.

# చరణ్‌తో సినిమా అలా ఆగిపోయింది..



'మళ్లీ రావా', 'జెర్సీ' చిత్రాలతో టాలీవుడ్‌లో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు గౌతమ్ తిన్ననూరి. అయితే హీరో రామ్‌చరణ్ కాంబినేషన్‌లో సినిమా ప్రకటన వెలువడినా.. అది కార్యరూపం దాల్చలేదనే సంగతి తెలిసిందే. దీంతో చరణ్‌కు చెప్పిన కథతోనే విజయ్ దేవరకొండ హీరోగా 'కింగ్డమ్' తెరకెక్కించారంటూ ఇటీవల ప్రచారం జరిగింది. ఆ రెండూ వేర్వేరు కథలని స్పష్టం చేసిన గౌతమ్.. చరణ్ సినిమా ఆగిపోవడానికి కారణమేంటో ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. "సినిమాకు సంబంధించి ఓ పాయింట్‌ను రామ్‌చరణ్‌కు చెప్పా. ఆయనకు నచ్చింది. అదే ఐడియాతో కథ సిద్ధం చేశా. ఆయనకు అది సెట్ కాదేమోనని తర్వాత నాకే అనిపించింది. చరణ్ సినిమా తెరకెక్కించడం ఎప్పుడో ఒకసారి లభించే అవకాశం కాబట్టి కంగారులో ఏదోకటి తీయాలనిపించలేదు. అదే విషయాన్ని ఆయనకూ తెలియజేసి, మరో కథతో వస్తానని చెప్పా. ఆ స్టోరీ ఎప్పుడు పూర్తయితే అప్పుడు సినిమా చేస్తా. చరణ్, నేను తరచూ మాట్లాడుకుంటూనే ఉన్నాం" అని తెలిపారు.

ఇక "పెళ్లి చూపులు' సినిమా విడుదలైన రోజు.. 'మళ్లీ రావా' స్టోరీ ఫస్ట్ వర్షన్ విజయ్‌కి చెప్పే ప్రయత్నం చేశా. 'పెళ్లిచూపులు' విజయోత్సాహంలో ఉన్న విజయ్ 'మళ్లీ రావా' కథను వినే పరిస్థితిలో లేరు. తర్వాత వింటానన్నారు. ఆ తర్వాత ఇతర హీరోలూ 'మళ్లీ రావా'ను రిజెక్ట్ చేశారు" అని గౌతమ్ గుర్తుచేసుకున్నారు.

3 రోజుల్లో రూ.67 కోట్లు

ఎమోషన్, యాక్షన్ మిళితంగా గౌతమ్ తెరకెక్కించిన 'కింగ్డమ్' జులై 31న విడుదలైంది. మూడు రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ.67 కోట్లు (గ్రాస్) వసూలు చేసిందని నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ వెల్లడించింది.